నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం
5 మే 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల





# ఓటమి భయంలో జగన్

- తండ్రి మరణానికి కారణం రిలయన్స్ అని దాడులు
- అధికారంలోకి వచ్చాక ఆ సంస్థ వ్యక్తికే ఎంపి పదవి
- జగన్ ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో భూములకు రక్షణ కరువు
- రైతుల పట్టాదారు పాసుపుస్తకాలపై నీ బొమ్మెందుకు జగన్?
- 19.15 శాతం సంక్షేమానికి ఖర్చు చేసిన తెదేపా
- జగన్ ఖర్చు చేసింది 15.8 శాతం మాత్రమే
- దేశంలో మోదీ గ్యారెంటీ - రాష్ట్రంలో కూటమి ష్యూరిటీ
- వృద్ధుల ప్రాణాలతో శవ రాజకీయాలు చేస్తున్న జగన్
- అధికారంలోకి రాగానే నల్లచట్టాన్ని రద్దు చేస్తామని హామీ
- మాగుంట అంటే ఒంగోలుకు బ్రాండ్
- అతన్ని కాదని ఎర్రచందనం స్మగ్లర్‌ను తీసుకొచ్చిన జగన్
- ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలన్నీ తీర్చేస్తాం
- జనాల రక్తాన్ని పీలుస్తున్న జలగ జగన్
- ముస్లీంల 4 శాతం రిజర్వేషన్లు కాపాడుతా
- యాక్టు గెజిట్ ప్రతులను చించి వేసిన చంద్రబాబు
- దర్శి ప్రజాగళంలో అధినేత నారా చంద్రబాబు నాయుడు

12 లో...



## వాగ్ధాటిలో శివంగి.. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**ప్రకాశం జిల్లాలోనే మార్గ'దర్శి'గా నిలపాలి**

**నా ప్రజలు కష్టాలలో ఉన్నారని ఆవేదన**

**తాగు, సాగు నీరు, విద్య, వైద్యం కల్పించాలని చంద్రబాబును కోరిన లక్ష్మీ**

సూర్యప్రతినిధి, ఒంగోలు

అభివృద్ధిలో ప్రకాశం జిల్లాకు మార్గ'దర్శి'గా మార్చాలి.. నా ఇంత పెద్ద దర్శి కుటుంబానికి అండగా ఉంటాను, నా ప్రజలకు మేలు జరిగేలా మీరే మన ప్రభుత్వంలో సహకారం అందించాలి.. మీ పేరు చెబితే గుర్తుకొచ్చేది హైటెక్ సిటి, హైదరాబాద్ ప్రగతి, లక్షల ఉద్యోగాలు.. మీ వంటి దార్శనికుడు నాకు అవకాశం కల్పించడం నా దర్శి ప్రజలకు నేను చేసే సేవకు తార్కారణం అంటూ మాటల తూటాలతో.. శివంగిలా అస్త్రాలు సంధిస్తూ.. మా పార్టీ అని కానీ, నా వర్గం అని కాని ఎక్కడా పేర్కొనకుండా దర్శి అంటే నా కుటుంబం, నా ప్రజలు అంటూ తన వాగ్ధాటితో ప్రజల మన్ననలు పొందేలా దర్శి నియోజవకర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేసిన ప్రసంగం అందరినీ సంబ్రమాశ్చర్యాలకు గురిచేసింది.

దర్శి నియోజవకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రోడ్‌షో సూపర్‌హిట్‌గా మారింది. చంద్రబాబును కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోడ్‌షో వాహనంపై నుంచి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రసంగానికి మిగతా 3లో



# ధైర్యం నింపడానికే నేనొచ్చా

**నా తుదిశ్వాస విడిచే వరకు అండగా ఉంటా**

**రాష్ట్రంలో రాక్షస పాలనను అంతం చేయాలి**

**రౌడీలు, దోపిడీదారులను పోషిస్తున్న జగన్**

**దశాబ్ద కాలంగా అండగా నిలబడిన వారికి ధన్యవాదాలు**

**రేపల్లెలో వారాహి విజయభేరిలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపు**




రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రాక్షస పాలన అంతం చేయడానికి మీ అందరికీ అండగా నిలబడడానికి తన ప్రాణం అడ్డుగా నిలబెడతానని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు. శనివారం వారాహి విజయభేరి యాత్రలో భాగంగా రేపల్లె నియోజకవర్గం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ జగన్ రెడ్డి రాష్ట్రాన్ని గంజాయి దోపిడీదారులకు అప్పజెప్పారని తద్వారా పోలీసులను పనులు చేయకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే రాష్ట్రంలో దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆ రౌడీలను జగన్‌రెడ్డి ఆయన టీం పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ముఖ్యమంత్రి రాష్ట్రానికి రావడం రాష్ట్ర ప్రజలుగా మన దురదృష్టమని రానున్న ఎన్నికలలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారా జగన్‌రెడ్డిని ఇంటికి పంపించాలని కోరారు. వైసిపి వ్యతిరేక ఓటును చీలనివ్వకుండా చూస్తానని, అందులో భాగంగానే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమిగా ఏర్పడిందని తెలిపారు. దశాబ్ద కాలం నుంచి జనసేన కార్యకర్తలు వీర మహిళలు తనకు అండగా నిలబడ్డారని వారందరికీ మిగతా 7లో



## నన్ను నమ్మండి.. ఆశీర్వదించండి

**ఆటోనగర్‌లో సమస్యలను పరిష్కరిస్తా**

**ఒంగోలు టిడిపి గెలుపునకు అండగా నిలవాలి**

**అసోసియేషన్ సభ్యులతో దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆటో నగర్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్ధి దామచర్ల జనార్ధన్ అన్నారు. శనివారం ఒంగోలు నియోజకవర్గ పరిధిలోని ఆటో నగర్‌లో అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ మిగతా 3లో

## వర్మ గెలుపు కోసం నరాలశెట్టి విస్తృత ప్రచారం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ గెలుపు కోసం నరాలశెట్టి ప్రకాష్ విస్తృత ప్రచారం నిర్వహించారు. బాపట్ల పట్టణం 14వ వార్డులో నివాసముంటున్న కాపు నాయకుల ఇళ్లకు వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి వర్మని గెలిపించాలని అభ్యర్థించారు. ఎస్ ఎన్ పి అగ్రహారం, త్రవ్వ కాలువ రోడ్డు, పటేల్ నగర్ ప్రాంతంలో మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ డోర్ క్యాంపెయిన్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిరుమల శెట్టి సాంబశివరావు, కోటికలపూడి సురేష్, ఇమ్మడిశెట్టి నాగరాజు, పాలెం సుబ్బారావు, దేవి రెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## హజ్ దరఖాస్తుదారులకు వైద్య పరీక్షలు

**- డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎస్. జయమ్మ**



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల ఆవరణలో ఉన్న బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు నిర్వహించిన పత్రిక సమావేశంలో హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు వైద్య పరీక్షలు చేపించుకోవాలని కోరారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ. గుంటూరు, బాపట్ల జిల్లాల నుండి హజ్ యాత్రకు ప్రయాణించే యాత్రికుల కొరకు ప్రత్యేక పరీక్షలు, ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరము గుంటూరు సర్వజన ఆసుపత్రి నందు సుశ్రుత హాలులో తేదీ: 06 - 05 - 2024 అనగా సోమవారం ఉదయం 8 గంటల నుండి నిర్వహించబడును.ఈ శిబిరం నందు మొత్తం 240 మంది గుంటూరు , బాపట్ల జిల్లాల నుండి హజ్ యాత్రకు బయలుదేరు ప్రయాణికులకు ఓరల్ పోలియో , మెదడువాపు నివారణకు మరియు ఇన్ఫ్లుయంజ (ఫ్లూ) నివారణకు వ్యాక్సిన్లు అందజేయబడునని అలాగే వారికి జనరల్ చెకప్ చేయించుకోవాలి అని తెలియజేశారు. కనుక బాపట్ల జిల్లా పరిధిలోని హజుయాత్రకు బయలు దేరు యాత్రికులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పరీ క్షలు చేయించుకొని, వ్యాక్సిన్లు వేయించుకోవాలని కోరారు.

## ముస్లిం సోదరుల నమ్మకం చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ

**-వేగేశన నరేంద్ర వర్మ**



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని ఇస్లాం పేట ముస్లిం యూత్ ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో బాపట్ల తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు కి సంఘీభావంగా భారీ ఎత్తున ముస్లిం మహిళలు పెద్దలు యువత ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ అల్లా దీవెనలు ప్రజలందరికీ ఉండాలని ఆ దీవెనలు నాకు కూడా ఉండాలని ఇంత మంది ముస్లిం పెద్దలతో మరి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నన్ను ఒక ఆత్మీయుడుగా, అన్నదమ్ముడుగా మీరందరూ ఆదరించి ఆహ్వానించి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు మీద ఓటు వేసి నన్ను గెలిపిస్తానని సైకిల్ గుర్తుకే ఓటేస్తామని హామీ ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నామన శివ నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాష్ రావు, పఠాన్ రాజేష్, షేక్ సిరాజుద్దీన్, యూత్ ముస్లిం సభ్యులు మొత్తం అందరు కూడా భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమము జయప్రదం చేశారు.

# పాత నేరస్తులు సత్ప్రవర్తన కలిగి ఉండాలి: జిల్లా ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: మే13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రౌడీ షీటర్లు, పాత నేరస్తుల పై నిరంతర నిఘా ఉంచామని, ఎన్నికల నియమావళిని అతిక్రమిం చినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మే 4న శనివారం జిల్లా పోలీస్ అధికారులు వారి వారి స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, పాత నేరస్తుల గృహాలను సాయుధ బలగాలతో సందర్శించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.మే 13 సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని



రౌడీ షీటర్స్, పాత నేరస్తులు, చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరంగా నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించిన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ పోలీస్ అధికారులకు ఆదేశించారు.ఎస్పీ ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం వుంటున్న రౌడీ షీటర్లు, పాత నేరస్థులు, చెడు నడత కలిగిన వ్యక్తుల గృహాలను సాయుధ బలగాలతో సందర్శించి ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన, భయభ్రాంతులకు గురిచేసిన, ఎన్నికల నియమావళి అతిక్రమించిన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతరత్రా పరిస్థితుల కన్నా ఎన్నికల నియమావళి అమలులో ఉన్నప్పుడు తీసుకునే చర్యల పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కనుక ఎన్నికల నియమావళికి అనుగుణంగా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి: గంటా అంజిబాబు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని బాపట్ల నియోజకవర్గ ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి గంటా అంజిబాబు పేర్కొన్నారు. బాపట్ల పట్టణం ఒకటో వార్డు బేతని కాలనీ నందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కాలనీవాసులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా గంటా అంజిబాబు మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలన సాగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి చాలా వెనుకబడిందన్నారు, రాష్ట్రంలో మళ్లీ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ ఐదేళ్ల వైసిపి పాలనలో వార్డుల్లో జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు రోడ్లు కాలవలు అన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ హయంలో వేసినవేనని పేర్కొన్నారు.



హస్తం గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించమని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షుడు ధోనిపూడి దేవరాజ్, గంటా నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బక్క రోశయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన130 కుటుంబాలు

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గంలోని అమృతలూరు మండలం మూల్పూరు గ్రామ పరిధిలోని చింతయపాలెంలో వైసీపీకి ఎదురు దెబ్బ తగిలింది.గ్రామానికి చెందిన 130 కుటుంబాలు గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలెంరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ప్యాలీట్ బ్యూరో సభ్యులు, వేమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనంద ్‌బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకు న్నారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆ హ్వానించారు.పార్టీ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చే యాలని



కోరారు.ఈ కార్యక్రమంలో ఖైతేపల్లి షాలెంరాజు తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## వైకాపా తీర్థం పుచ్చుకున్న పెదమట్లపూడికి చెందిన 10 కుటుంబాలు

నగరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై నువ్వే రావాలి జగన్-నువ్వే కావాలి జగన్ అంటూ మండల పరిధిలోని పెదమట్లపూడి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు సోదరుడు హరినాథ్‌బాబు, నగరం ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్యల సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం స్థానిక వైకాపా కార్యాలయంలో మండల పరిధిలోని గ్రామానికి చెందిన చందోలు రాజశేఖర్ నేతృత్వంలో మట్లపూడి సముద్రాలు, కొత్తపల్లి నరసింహారావు, కొత్తపల్లి కోటయ్య, కొత్తపల్లి నాగిరెడ్డి, లుక్కా సుధాకర్, లుక్కా చక్రవర్తిలకు వారు



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నిజాంపట్నం మాజీ ఎంపీపీ ప్రసాదం వాసుదేవ, కంచర్ల సర్జనరావు, పమిడిపాముల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు శాఖా గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు శాఖా గ్రంథాలయంను ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.సుబ్బరత్నమ్మ ఆకస్మికంగా తనీఖీ చేయడమైంది.ఈ సందర్భంగా కార్యదర్శి గ్రంథాలయములో ఎక్కువ మంది చదవరులు గ్రంథాలయ సభ్యత్వం తీసుకునే విధంగా మరియు గ్రంథాలయంను ఎక్కువ మంది పాఠకులు వినియోగించుకొనే విధంగా చేయాలని ఆదేశించడమైంది. తదుపరి గ్రంథాలయ సేవలు గురించి బాల బాలికలను పాఠకులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి గ్రంథాలయాధికారికి పలు సూచనలు సలహాలు ఇవ్వడమైనది.

## ఎంపీ-ఎమ్మెల్యే అభ్యర్థుల విజయం కోరుతూ ఇంటింటి ప్రచారం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామం లోని అద్దేపల్లి ఏరియాలో శనివారం 221బూత్ పరిధిలో సూపర్ 6 కార్యక్రమం లో భాగంగా 2వ రోజు ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో ను వివరించడం జరిగింది.ప్రతి ఇంటి వద్ద మహిళలకు మేనిఫెస్టో వివరాలను బూత్ కన్వీనర్ డొక్కు శ్రీనివాసరావు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన నాయకులు పాల్గొన్నారు. ప్రచారంలో పసుపులేటి శ్రీనివాసరావు,మద్దుల గోవిందరాజులు, మద్దుల సుబ్బారావు,డొక్కు శివప్రసాద్, సోమేశ్వరరావు, సారధి,గొట్టుముక్కల కృష్ణవంశీ,బషీర్, శ్రీధర్ పాల్గొన్నారు.



## వ్యయ పరిమితి ని దృష్టిలో పెట్టుకోవాలి



బాపట్ల , మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థుల ప్రచార వ్యయ పరిమితి రు. 40 లక్షలు, పార్లమెంట్ అభ్యర్థుల వ్యయ పరిమితి రు. 95 లక్షలకు మించరాదని జిల్లా ఎన్ని కల వ్యయ నోడల్ అధికారి జి హరికృష్ణ చెప్పారు.శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఓటర్ల విధుల పై ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అభ్యర్థు లు నామినేషన్ వేసిన దగ్గర నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు వారి ప్రచార వ్యయాన్ని పరిగణనలోకి తీసుకో వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి వై పిచ్చిరెడ్డి, ఫోరం కన్వీనర్ డాక్టర్ పి సి సాయిబాబు పాల్గొన్నారు. ఓటు వేయడం పౌరులందరి హక్కు, బాధ్యత. ఓటు ద్వారానే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుం దని పిచ్చి రెడ్డి చెప్పారు. ఓట ర్లు తమ హక్కులను, బాధ్యతలను గుర్తి ంచి, బాధ్యతాయుతమైన పౌరులుగా నిలవాల ని డాక్టర్ పి సి సాయి బాబు కోరారు.

## విరామ బైబిల్ పాఠశాల ముగింపు వేడుకలు




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం అంబేద్కర్ నగర్ రక్షణ సైన్యం చర్చి లో గత ఐదు రోజులుగా నిర్వహిస్తు న్న విరామ బైబిల్ పాఠశాల తరగతులు శుక్రవారం రాత్రి ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమమునకు ముఖ్య అధితిగా లెఫ్ట్నెంట్ కల్నల్ గేరా థామస్ పాల్గొని వాక్యో పసందేశాన్ని అందించారు. బాల్య ం నుండే చిన్నారులను దైవికంగా పెంచా లని ఆయన తెలిపారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు చూపరులను అలరించాయి.ఈ కార్యక్రమానికి సంఘ స్థానిక ఉద్యోగస్థులు కెప్టెన్ యం. ఆనంద్ కుమార్, రాజకుమారి దంపతులు అధ్యక్షత వహించారు.

# వాగ్ధాటిలో శివంగి.. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ




**మొదటి పేజీ తరువాయి** ప్రజలు ఫిదా అయిపోయారు. ఆమె మాట్లాడుతూ నాకు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థిగా అవకాశం కల్పించిన చంద్రబాబునాయుడు, పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్, మోదీకి, నా దర్శి ప్రజలకు అంటూ అభివాదం చేశారు. నేడు సమర్థులు, సేవకులు, స్వాప్నికుల చంద్రబాబు దర్శి నియోజకవర్గానికి రావడం ఆనందంగా ఉందన్నారు. వైద్యురాలిగా కొంత కుటుంబం ఉండే తనకు మొదటి మహిళా అభ్యర్థిగా అవకాశం కల్పించి దర్శిలో ఇంతపెద్ద కుటుంబాన్ని నాకు అందజేశారన్నారు. చంద్రన్న పాలన ఎక్కడ ఉంటే అక్కడకు పరిశ్రమలు పరిగెత్తుకుంటూ వస్తాయి.. చంద్రబాబు పేరు చెబితే ఓ హైటెక్ సిటి గుర్తుకొస్తుంది. హైదరాబాద్ ప్రగతిని పరుగులు తీయించడం, ప్రజల వద్దకు పాలన గుర్తుకొస్తుంది. లక్షల మందికి ఇచ్చిన ఉద్యోగావశాలతో గతం గుర్తుకొస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా ప్రజల్లో బాస్ అంటే చంద్రబాబు నాయుడు మా దర్శి ప్రాంత అభివృద్ధికి, మన ప్రభుత్వం ఏర్పడిన తరువాత సహకారం అందించాలని కోరారు.

**మా ప్రజల సమస్యలకు సహకారం అందించండి**

దర్శి నియోజకవర్గంలో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. వారి దాహార్తి తీర్చాలని గొట్టిపాటి లక్ష్మీ కోరారు. పంట పొలాలకు సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్నాయి. ఉపాధి అవకాశాలు లేక ప్రజలు వలసలు వెళ్లిపోతున్నారు. మెరుగైన విద్యా వైద్య సదుపాయాలు లేవు. పాడి రైతులు నష్టపోయారు. రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. గొట్టిపాటి లక్ష్మీ ప్రసంగానికి ప్రజలు ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ దర్శి బాధ్యత నేను తీసుకుంటాను.. దర్శిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలో మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడంతో పాటు గొట్టిపాటి లక్ష్మీకు ఉన్న ఆసక్తి, ప్రజల పట్ల ఆమె కమిట్‌మెంట్ చూస్తుంటే దర్శిలో తెలుగుదేశం ఎగరవేయబోయే మొదటి మహిళగా లక్ష్మీ రికార్డు సృష్టిస్తారని అన్నారు. ప్రచారంలో ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, గొట్టిపాటి లక్ష్మీలకు అత్యధిక మెజార్టీ వచ్చేలా ప్రజలు ఆదరించి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని చంద్రబాబు కోరారు.

# నన్ను నమ్మండి.. ఆశీర్వదించండి

**మొదటి పేజీ తరువాయి** యోగయ్య యాదవ్‌లతో కలిసి పాల్గొన్న దామచర్లకు అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ మీకు ఇలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని అన్నారు. ఆటో నగర్‌లో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, అధికారంలోకి రాగానే పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం దామచర్లకు అసోసియేషన్ సభ్యులు ఘన సన్మానం చేశారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులు, ప్రజలు ఉన్నారు.


## FORMAT C-1

(for Candidate to publish in Newspapers/TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **Yeluri Sambasiva Rao**
Name of political party : **TELUGU DESAM**
(Independent candidates should write "Independent" here)
Name of Election : **Andhra Pradesh Legislative Assembly General Elections May 2024**
*Name of Constituency: : **104-Parchur Assembly Constituency**

I **Yeluri Sambasiva Rao,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**A) Pending Criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Judicial Magistrate Court, Parchur | Charge Sheet not filed. | Investigation pending | Section 151 CRPC |
| 2. | Judicial Magistrate Court, Ongole | Charge Sheet not filed. | Investigation pending | Sections 341, 269, 270,290, 188 r/w 149 of I.P.C, Sec.32 of Police Act |
| 3. | Judicial Magistrate Court, Addanki | Charge Sheet not filed. | Investigation pending | Sec.143,188, 341, rw 148 IPC |
| 4. | Judicial Magistrate Court, Mangalagiri | Charge Sheet not filed. | Investigation pending | Sections143, 341, 188, 269, 270 r/w 149 of I.P.C |
| 5. | Judicial Magistrate Court, Parchur | Charge Sheet not filed. | Investigation pending | Sec.123(1) RPA, 1951, Sec.171-E R/W 120b, IPC Sec.155(2) Cr.P.C. |
| 6. | Judicial Magistrate Court, Addanki | Charge Sheet not filed. | Investigation pending | Sec.341, 353, 324, 427, 379, 506 r/w 34 I.P.C |

**B) Details about cases of conviction or criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 2. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 3. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 4. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 5. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 6. | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Yeluri Sambasiva Rao 104-Parchur Assembly Constituency**

## Format C-2

Name of political party : **INDEPENDENT**
Name of Election : ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
Name of Constituency : 104- PARCHUR

I POPURI SRINIVASA RAO (name of candidate, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents

| 1 | 2 | 3 | 4 | | 5 | |
|---|---|---|---|---|---|---|
| Sl. No. | Name of candidate | Name of constituency | Pending criminal cases | | Details about cases of conviction for criminal offences | |
| | | | Name of Court, case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed |
| 1 | **POPURI SRINIVASA RAO** | 104-PARCHUR | 1. Crime No.120/2020 Parchur P.S. | 2. Crime No.220/2023 Martur P.S | NIL | NIL |
| | | | C.C.327/2020 JUDICIAL MAGISTRATE FIRST CLASS COURT AT PARCHUR | CHARGE SHEET NOT FILED JUDICIAL MAGISTRATE FIRST CLASS COURT AT PARCHUR | NIL | NIL |
| | | | SECTION 509 I.P.C | Sections 143, 188, 341 r/w 148 of I.P.C | NIL | NIL |
| | | | CHARGE FOR CRIMINAL INTIMIDATION ALLEGING threatened on KRUPA VENKATESH | Violated section 30 police act and held Dharna | NIL | NIL |

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note:- (i) The above information shall be published State wise for each State/UT.

**POPURI SRINIVASA RAO, 104- PARCHUR**

## Format C-1

Name of political party : **INDEPENDENT**
(Independent candidates should write "Independent" here)
Name of Election : ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
Name of Constituency : 104- PARCHUR

I POPURI SRINIVASA RAO (name of candidate, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending criminal cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed |
| | JUDICIAL FIRST CLASS MAGISRATE PARCHUR | 1. Crime No.106/2020 Parchur P.S. | 2. Crime No.220/2023 Martur P.S | NIL | NIL |
| | JUDICIAL FIRST CLASS MAGISRATE PARCHUR | C.C.327/2020 JUDICIAL MAGISTRATE FIRST CLASS COURT AT PARCHUR | CHARGE SHEET NOT FILED JUDICIAL MAGISTRATE FIRST CLASS COURT AT PARCHUR | NIL | NIL |
| | JUDICIAL FIRST CLASS MAGISRATE PARCHUR | SECTION 509 I.P.C | Sections 143, 188, 341 r/w 148 of I.P.C | NIL | NIL |
| | JUDICIAL FIRST CLASS MAGISRATE PARCHUR | CHARGE FOR CRIMINAL INTIMIDATION ALLEGING threatened KRUPA VENKATESH | Violated section 30 police act and held Dharna | NIL | NIL |

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**POPURI SRINIVASA RAO, 104- PARCHUR**

## వెంకయ్య ఆశ్రమంలో రామాంజనేయులు అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: విజయనగర్ కాలనీ వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆశ్రమంలో మార్టూరు వాస్తవ్యులు కంచర్ల శ్రీనివాసరావు (శ్రీ రవితేజ ఆటోమొబైల్స్) రాజ్యలక్ష్మి పెళ్లి రోజు సందర్భంగా వారి బామ్మర్ది పచ్చవ రామాంజనేయులు (రామకృష్ణ సాయి గ్రానెట్) శిరీష దంపతులు ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. రామాంజనేయులు మాట్లాడుతూ ఆశ్రమంలో ప్రతినెల తన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ రేపటి అన్నదాన కార్యక్రమానికి డబ్బులు అందించారు. ఆశ్రమ అధ్యక్షులు తన్నీరు శివరాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## చంద్రబాబుకు స్వాగతం పలికిన శాసనాల



దర్శి, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం దర్శి చేరుకున్న టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద చంద్రబాబుకు జిల్లా పార్టీ అధికార ప్రతినిధి, దర్శి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

## చంద్రబాబును కలిసిన ఎంపీపీ తాటికొండ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు దర్శిలో జరిగిన ప్రజాగళం సభకు వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాళ్లూరు మండలంలో పార్టీకి నిరంతరం కృషి చేయాలని ప్రతి గ్రామానికి తిరిగి పార్టీని బలోపేతం చేసే విధంగా అందరూ కలిసికట్టుగా చేసుకుంటూ మంచి మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారని ఆయన తెలిపారు.

## ఇంటింటి ప్రచారంలో రాజా భూపాల్ యాదవ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొంగలవీడు గ్రామంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న భర్త రాజ భూపాల్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామంలో వైఎస్ ఆర్సిపి ఇన్చార్జి కుందూరు రెడ్డికి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఓటు వేయమని గ్రామంలో ఉండే వైఎస ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు, గ్రామ పెద్దల సహకారంతో ప్రచారం చేయడం జరిగింది.

# కూటమి అభ్యర్థులను గెలిపించండి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని బిజెపి నాయకులు అన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కె.వి.రమణయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పలుగ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు చదువుకునే పిల్లల ప్రతివిద్యార్థికి తల్లులకు తల్లికివందనం కింద రూ.15వేలు, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు,రైతులకు ఆర్థికసాయం కింద సంవత్సరానికి రూ.20వేలు, ప్రతి మహిళకు నెలకు రూ.1500లు, మహిళలకు ఉచితబస్సుప్రయాణం,నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు, నిరుద్యోగభృతి, యువతకు ఉద్యోగవకాశాలు ఇవ్వనున్నట్లు అదేవిధంగా వివిధ వర్గాల ప్రజల ఆర్థిక సంక్షేమాభివృద్ధికి మంగళవారం ప్రకటించిన ఉమ్మడి మ్యానిఫెస్టో అంశాలను వివరించి వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు మంజూరు చేయనున్నట్లు రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం



ఏర్పడటానికి టీడీపీ యంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిలను ఆశీర్వదించి భారీమెజారిటీతో గెలిపించాలని రాష్ట్రంలో అవినీతి దోపిడీ ఆరాచక మాఫియాల వైసీపీ ప్రభుత్వానికీ చరమగీతం పాడాలని టిడిపిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజాగళం సభకు తరలిన జనసేన, టీడీపీ శ్రేణులు





తాళ్లూరు, మేజర్‌న్యూస్: దర్శిలో జరిగిన ప్రజాగళం సభకు తాళ్లూరు మండలం నుంచి జనసేన టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని గ్రామాల నుంచి భారీగా తరలి వెళ్లారు. పెద్దలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో దర్శి సభకు వెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల్లో టిడిపి జనసేన నాయకులు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. టిడిపి మండల పార్టీ ఇంచార్జీ గుమ్మడి సాయి, అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, వల్లపనేని సుబ్బయ్య, జనసేన మండల పార్టీ సమన్వయకర్త యర్రంశెట్టి చిరంజీవి, జనసేన నాయకులు తోట కృష్ణ, తూము రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రామలక్ష్మయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు, పుట్టా నరసింహారావు, బి.కార్తీక్, వై.కాశిరెడ్డి, శానే సురేష్ తదితరులు తరలివెళ్లారు.

## చంద్రబాబును కలసిన దారం



దర్శి, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని 19వ వార్డు కౌన్సిలర్ దారం సుబ్బారావు కలిశారు. చంద్రబాబుకి సుబ్బారావు పుష్ప గుచ్చం అందచేసి శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం దర్శిలో టిడిపి జండా ఎగారా వేయటం ఖాయం అని చంద్రబాబుకు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడటం ఖాయం అని, దర్శిపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని కోరారు. ఆయన వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పెన్షన్ కోసం వృద్ధులు పడిగాపులు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలో వృద్ధాప్య పెన్షన్ కోసం వృద్ధులు పడిగాపులు పడుతున్నారు. కొందరు సచివాలయాలలో తిరుగుతూ ఉంటే, కొందరు బ్యాంకు వద్ద ఎదురు చూస్తున్నారు. శనివారం వేటపాలెంలోని యూనియన్ బ్యాంక్ వద్ద పెన్షన్ కోసం వేచి చూస్తున్న వృద్ధులు వారి పరిస్థితులు మీడియాతో చెప్పుకున్నారు.

## తెలుగుదేశం అభ్యర్థుల విజయం కోరుతూ ఇంటింటి ప్రచారం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామం లోని అద్దేపల్లి దళితవాడ ఏరియాలో శనివారం 223 పోలింగ్ బూత్ పరిధిలో సూపర్ 6 కార్యక్రమం లో భాగంగా 2వ రోజు ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో ను వివరించడం జరిగింది.ప్రతి ఇంటి వద్ద మహిళలకు మేనిఫెస్టో వివరాలను బూత్ కన్వీనర్ కంభం సుధీర్,యడ్ల జయశీలరావు లు వివరించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం,జనసేన నాయకులు పాల్గొన్నారు. ప్రచారంలో కుందేటి బసవకోట్లు,సువ్వా బాబురావు,పోకూరి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన మహిళా హొంగార్డును సన్మానించిన జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్ : 2005వ సంవత్సరంలో హొం గార్డుగా పోలీస్ శాఖలో కి ప్రవేశించి సుమారు 19 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన బాపట్ల యూనిట్ కు చెందిన మహిళ హొంగార్డు 94, టి.సుమతి ని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మే 4 న శనివారం నాడు జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం నందు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో దుశ్యాలువతో ఘనంగా సన్మానించి, పదవి విరమణ ప్రశంసా పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్, పదవి విరమణ పొందిన హొంగార్డు కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే భారత ప్రజలకు మనుగడ



టంగుటూరు, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీతోనే భారతదేశ ప్రజలకు మనుగడని ఒంగోలు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన టంగుటూరులో శనివారం ఎన్నికల ప్రచార నిమిత్తంలో భాగంగా ఒంగోలు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి, కొండేపి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పసుమర్తి సుధాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత పది ఏళ్లుగా భారతదేశ ప్రధానిగా ఉన్న మోడీ భారత ప్రజలలో హిందూ, ముస్లింల మధ్య చీలికలు తెచ్చి విడదీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సమాజంలో అణగారిన బడుగు బలహీన దళిత వర్గాల ప్రజలకు రాజ్యాంగబద్ధంగా ఇస్తున్న రిజర్వేషన్లను రద్దు చేయుటకు మోడీ ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ముస్లింలకు ఇచ్చే నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దుచేసి సమాజంలోని బడుగు బలహీన దళిత మైనార్టీ వర్గాల ప్రజలను మోడీ మరింత అణగ త్రొక్కే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. మోడీ దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారని తెలిపారు. ఇలాంటి వ్యక్తిని దేశ ప్రధానిగా కొనసాగించకుండా రానున్న ఎన్నికలలో కాంగ్రెస్కు ఓటు వేసి దేశ భవిష్యత్తును కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రజలకు ఉందని తెలిపారు. కాంగ్రెస్ ను గెలిపించుకొని భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చేసుకుంటే రైతులకు రుణమాఫీ, ఉపాధి కూలీలకు రోజుకు 400, రైతులకు మద్దతు ధర, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, ఉద్యోగ అవకాశాలు వస్తాయని సుధాకర్ రెడ్డి తెలిపారు. కొండేపి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పసుమర్తి సుధాకర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న స్వామి నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదని తెలిపారు. కొండేపి నియోజ కవర్గంలో అభివృద్ధి శూన్యం అని తెలిపారు. నియో జకవర్గంలో త్రాగునీటి సమస్య అధికంగా ఉందని ఆ సమస్యను తీర్చడంలో స్వామి విఫలమయ్యారని తెలిపారు. పొగాకు రైతులకు మద్దతు ధర ఇప్పించడంలో స్వామి ఏం చేశారని తెలిపారు. స్వామి చేసింది ఒక్కటేనని అది నియోజకవర్గ ప్రజలను మోసం చేయడమేనని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో తనను కొండేపి ఎమ్మెల్యేగా, ఈదా సుధా కర్ రెడ్డిని ఒంగోలు పార్లమెంటు సభ్యునిగా గెలిపిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉం గరాల శ్రీనివాసులు, పిసిసి రాష్ట్ర కార్యదర్శిఉద్ధండి మల్లికార్జున రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతి నిధి మన్నం ప్రసన్న రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సతీష్, సిపిఎం నాయకులు మోజెస్, మస్తాన్, సిపిఐ నాయకులు వేరా రెడ్డి, ఒంగోలు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుజ్జి, పలువురు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు, టంగుటూరు ట్రంకు రోడ్డు నుండి నాయకులు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

## ఎస్సీ నాయకుల ఆత్మీయ సమావేశంలో కరణం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ ఎస్సీ కాలనీలో అంబేద్కర్ భవనం వద్ద ఎస్సీ నాయకులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా బలరామకృష్ణమూర్తి నాయకులతో మాట్లాడుతూ ప్రజా అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి ముందడుగు వేస్తుండగా, నా బిడ్డ వారి అడుగుజాడల్లో నడవాలని చీరాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని వైసీపీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాడని మీ ఓటు అనే ఆశీర్వాదంతో అతన్ని దీవించాలని ఎస్సీ నాయకులను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పరపు సుబ్బారావు, చొప్పరపు కృపాదానం, సలగల సాల్మన్, మంకిన డేనియల్, చొప్పరపు డేవిడ్, నలతోటి పున్నారావు, ఆర్బీకే చైర్మన్ పల్లపోల్లు శ్రీనివాసరావు, పృధ్వీ చంద్రమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రొండా భరత్ రెడ్డి, యువత అధ్యక్షులు ఆవుల అశోక్, కర్ణ లక్షరావు, బీరక పరమేష్, సాధు రాఘవ, తదితర నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## మళ్లీ జగన్‌ను సీఎంను చేసుకుందాం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైయస్ జగన్ రెడ్డి మళ్ళీ సీఎం కావాలని దద్దాల నారాయణ సతీమణి దద్దాల మంజు భార్గవి అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెలిగండ్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్ఆర్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన హామీలను విస్మరించలేదన్నారు. టిడిపి బోట్లకు హామీలను నమ్మవద్దన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా గద్వాల్ నారాయణను ఎంపీ అభ్యర్థిగా షిరిడి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. జిల్లా జడ్పిటిసి సంఘ అధ్యక్షులు వెలిగిన జడ్పిటిసి గుంతక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, నాగూర్ యాదవ్, వెంకటరామయ్య, నాని, కన్వీనర్ వెంకట్ రెడ్డి, పోలా సుబ్రహ్మణ్యం, వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు అండగా టీడీపీ జెండా





సింగరాయకొండ, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని టిడిపి, బిజెపి, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడవరోజు సింగరాయకొండ మండలంలోని పాత సింగరాయకొండ, సోమరాజుపల్లి పంచాయతీలో శనివారం స్వామి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు పాటుపడింది తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. గడిచిన ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం రోడ్లు మరమ్మత్తులు కానీ, గ్రామాలలో వీధి దీపాలు గాని, కనీసం డ్రైనేజ్ వ్యవస్థను పట్టించుకోకుండా వైసీపీ ప్రభుత్వం నాశనం చేస్తుందని స్వామి అన్నారు. గతంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా నారా లోకేష్ అన్ని గ్రామాలకు సిసి రోడ్లు నిర్మాణంతోపాటు ప్రతి గ్రామంలో ఎల్ఈడి లైట్లతో వీధి దీపాలు ఏర్పాటు చేశామని స్వామి అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక మిగిలిపోయిన సైడ్ కాలం నిర్మాణంతోపాటు, గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యం చక్కబెట్టేందుకు పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేస్తామని స్వామి అన్నారు. ఒక్క అవకాశం ఇస్తే ఆదిమూలం సురేష్ కొండపి నియోజకవర్గంను నంబర్ వన్ చేస్తానని అబద్ధపు హామీలతో మీ ముందుకు వస్తున్నారని ఆయన పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరారు. రెండుసార్లు గెలిపించిన ఎర్రగొండపాలెం ప్రజలకు కనిపించకుండా దాక్కున్న మంత్రి సురేష్ అని స్వామి చమత్కరించారు. ఏ ఎన్నికల్లో కూడా ఒకే నియోజకవర్గం నుంచి పోటీ చేయని ఏకైక వ్యక్తి ఆదిమూలపు సురేష్ అని, ఈయనకు కొండపి నియోజకవర్గం ప్రజలు తమ ఓటు ద్వారా నియోజకవర్గ నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మరో వలస పక్షి శేషాచలం అడవుల నుంచి ఒంగోలు ప్రాంతంలో ఉన్న నల్లమల అడవులపై కన్నేసి దోచుకోవడానికి ఎంపీ అభ్యర్థిగా మన ముందుకు వచ్చారని ఆయన పట్ల అప్రమత్తంగా ఉండి నీతికి నిజాయితీకి మారుపేరుగా ఉన్న మాగుంట కుటుంబం నుంచి, వచ్చిన శ్రీనివాస్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కృష్ణ, మించల బ్రహ్మయ్య, కూనపురెడ్డి సుబ్బారావు, గాంధీ చౌదరి, చంటితో పాటు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## ఆనంద్ బాబు,కృష్ణ ప్రసాద్ ల విజయం కోరుతూ ఇంటింటి ప్రచారం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండలం, చావలి గ్రామం లో 5వ రోజైన శనివారం 119 బూత్ పరిధిలో సూపర్ 6 కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో ను వివరించడం జరిగింది.ప్రతి ఇంటి వద్ద మహిళలకు మేనిఫెస్టో వివరాలను బూత్ కన్వీనర్ లంకోజి మల్లేశ్వరరావు వివరించారు.రైతులకు సంవత్సరానికి రూ 20,000పెట్టుబడి సాయం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, అందించడం జరుగుతుందని మల్లేశ్వరరావు తెలిపారు. కుటుంబంలో విద్యనభ్యసించే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి సంవత్సరానికి 15000విద్యా కానుక అందిస్తారని తెలిపారు.ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నక్కా ఆనందబాబు,ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెన్నేటి కృష్ణ ప్రసాద్ లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి విజయం చేకూర్చాలని కోరారు.కార్యక్రమం లో తెలుగుదేశం,జనసేన నాయకులు పాల్గొన్నారు.గోపాలం త్రినాథ్,లంకోజీ మల్లేశ్వరరావు,వెలివెల ఉపేంద్ర,లంకోజీ శ్రీనివాసరావు(శ్రీను),దాసరి శ్రీను,గోపాళం వంశీ, సుబ్బారావు,సాయి కృష్ణ,చిన్న రెడ్డీయ్య, రాజకుమార్,తోట వెంకట సుబ్బారావు(వెంకటసుబ్బయ్య)తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కేంద్రం ఏర్పాటు



దర్శి, మేజర్‌న్యూస్: 2024న దర్శి అసెంబ్లీ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను దర్శి గవర్నమెంట్ హై స్కూల్ నందు ఏర్పాటు చేసినట్లు ఆర్ఓ లోకేశ్వరరావు తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు కురిచేడు తహసిల్దార్‌ను నోడల్ అధికారిగా నియమించడమైనది. సదరు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ దగ్గర శనివారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి 268 ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్‌కి గాను 256 మంది వారి హాజరై వారి వారి పోస్టల్ బ్యాలెట్‌ని వినియోగించుకోవడం జరిగింది. దర్శి నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో ఓటు హక్కు కలిగి ఉండి జిల్లాలో ఏ ప్రదేశం లోనైనా ఎన్నికలకు సంబంధించిన ఎలక్షన్ డ్యూటీలో ఉన్న వారు సదరు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి ఏర్పాటుచేసిన ప్రెసిడెంట్, అసిస్టెంట్ ప్రొసీడింగ్ ఆఫీసర్స్ పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సదుపాయం నిర్వహించారు. ఈనెల 5న ఆదివారం అదర్ పోలింగ్ ఆఫీసర్స్ ఓ.పి.ఓ.ఎస్ 868 మందికి అదే ప్రాంతంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఓ.పి.ఓలు అందరూ ఎవరైతే ఎన్నికల సిబ్బందిగా ఉంటూ ఎన్నికల నిర్వహణలో లేదా డ్యూటీలో ఉన్నట్లు అయితే వారి చేస్తున్న సదుపాయాన్ని వినియోగ పర్చుకోవాల్సిందిగా కోరుతూ, వారు హాజరు అయ్యేటప్పుడు ఎలక్షన్ ఆర్డర్ కాపీతో పాటు ఎపిక్ కార్డు, ఆధార్ కార్డు వివరాలు తీసుకొని వచ్చిన ఎడల వారికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నాట్లు ఆర్ఓ తెలిపారు.

## బోడవాడలో 25 కుటుంబాలు టీడీపీలో చేరిక



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బోడవాడ గ్రామంలో 25 కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు. శని వారం సాయంత్రం బోడవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి పాల్గొని టిడిపిలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రజలు విసుగు చెందా రన్నారు. రోజురోజుకు భారీగా వలసలు వస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే విజన్ కలిగిన నేత నారా చంద్రబాబునాయుడు రాష్ట్రానికి సీఎంగా అవసరమని ప్రజలకు కోరుకుంటున్నారన్నారు. ఈనెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13 బ్లాక్ ఎన్నికల ప్రచారంలో వైసీపీ శ్రేణులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమం మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో పూల సుబ్బయ్య కాలనీలో 13వ బ్లాక్ నెంబర్ 45 ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మార్కాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు పోటీ చేయుచున్నారు. ఒంగోలు వైయస్సార్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పోటీ చేయుచున్నారు. మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న అందించినటువంటి సంక్షేమ పథకాల గురించి వివరించారు. మరల సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్ గుర్తుకు ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. 13వ బ్లాక్ మున్సిపల్ వైస్ చైర్మన్ టు చాతురాజు పల్లి అంజమ్మ శ్రీనివాస్ 13వ బ్లాక్ అధ్యక్షులు సయ్యద్ ఖలీల్, సోషల్ మీడియా మొహమ్మద్ రఫీ, రాచకొండ శ్రీనివాసులు, అబ్దుల్ గఫూర్, శ్యామ్, రామ్ రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


Format C-1

Declaration about criminal Cases:
(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Cil) No. 536 of 2011 (Public interest foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : MAHAMMAD KHASEEM
Name of the Political Party : INDEPENDENT
Name of the Election : GENERAL ELECTION OF ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY – 2024
*Name of the Constituency : 90-REPALLE ASSEMBLY CONSTITUTENCY

I Mahammad Khaseem (Name of Candidate), a candidate for the above mentioned election, declare for the public information the following details about my criminal antecedents.

(A) pending Criminal Cases

| Sl. No | Name of Court | Case No. and Dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Not Applicable | 1) Cr. No. 52/2024 In Cherukupalli P.S | Under Investigation | U/s 324, 448, 506 r/w 34 IPC dispute between Sk. Lal Ahamed and others |

(B) Details about cases of conviction of criminal offences

| Sl. No. | Name of Court & Date(s) of order(s) | Description of O(ffence(s) & punishment imposed | Maximum Punishment |
|---|---|---|---|
| Nill | Not Applicable | Not applicable | Not Applicable |

*In the case of election to Council of states or election to legislative Council by MLAs, mentioned the election concerned in place of name of constituency.

Sd/- MAHAMMAD KHASEEM





## టిడిపి లోకి 169 కుటుంబాలు

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఉగ్ర**

పామూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో రోజు రోజుకు టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ఆదరణ పెరుగుతుంది. వైసీపీ నుంచి టిడిపిలోకి భారీ చేరికలు సాగుతు న్నాయి. మండలంలోని బొట్లగూడూరు గ్రామంలో 63 కుటుంబాలు, తూర్పు కట్టకిందపల్లి గ్రామంలో 80 కుటుంబాలు, బుక్కాపురం 18 కుటుంబాలు మోపాడు 8 కుటుంబాలు చొప్పున 169 కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు. వారికి ఉగ్ర నరసింహారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఒక ఛాన్స్ ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా పరిశ్రమలు స్థాపించి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా ఆదుకునేందుకు ముందుంటానని హామీ ఇచ్చారు. 13వ తేదీన జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపిని గెలిపించాలని విన్నవించారు. ఓటు అనే ఆయుధంతో వైసీపీ పాలనకు స్వస్తి పలికి నారా చంద్రబాబునాయుడు పాలన కోరుకోవాలని కోరారు. అప్పుడే అభివృద్ధి బాటలు వేయడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు,టిడిపి మండల యువ నాయకులు యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, గుంటుపల్లి దశరథ రాములు,బైరెడ్డి జయరామిరెడ్డి, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, కోటపాటి కార్తీక్, నీరుకట్టు హరిబాబు, దారపనేని సుబ్బారావు, మొరుబోయిన గిడ్డయ్య యాదవ్, యారవ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏల్చూరు లో గొట్టిపాటికి 'జై కొట్టిన' 30 కుటుంబాలు

**సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గొట్టిపాటి**

సంతమాగులూరు, మేజర్ న్యూస్: మండలంలో గడచిన 15 రోజులలో సుమారు 300 కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్యే 'గొట్టిపాటికి' జై కొట్టాయి. ప్రచారంలో తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతున్న గొట్టిపాటికి మండలంలోని సీనియర్ నాయకులు తేలప్రోలు రమేష్ బాబు



మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి చేవూరి వాసిరెడ్డి దుద్యాలగాలయ్య తదితరుల ఆధ్వర్యంలో మండలంలో వైసీపీ నుండి టిడిపిలోకి వలసలు భారీ స్థాయిలో మొదలయ్యాయి అజాతశత్రువుగా పేరుపొందిన గొట్టిపాటికి మండలంలోని యువత జేజేలు పలుకుతున్నారు తాజాగా మండలంలోని ఏల్చూరి గ్రామంలో నుండి శనివారం స్థానిక టిడిపి నాయకులు చినగాలయ్య ఆధ్వర్యంలో 30 కుటుంబాలు సంగులూరు మండలం ముప్పవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వైసీపీని వీడి ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో టిడిపిలో చేరాయి ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్‌లో దోపిడీ పాలనకు అంతం

**- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తాం - కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పాలన అందిస్తాం**

**- కేశవరప్పాడు, కొడవలివారిపాలెం, స్వర్ణ పాలెం, స్వర్ణ ఎన్నికల ప్రచారంలో ఏలూరి**







కారంచేడు, మేజర్‌న్యూస్: దేశ చరిత్రలో ఒక ముఖ్యమంత్రి పరదాలు కట్టుకొని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలకు వచ్చిన ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మాయని మచ్చ అని తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎన్నికల శంఖారావంలో భాగంగా కారంచేడు మండలంలోని కేశవరప్పాడు, కొడవలివారిపాలెం, స్వర్ణ పాలెం, స్వర్ణ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక అవకాశం ఇవ్వండని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి మన భూమిని స్థలాలని మనకు కాకుండా చేసే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చాడని, దీని వల్ల ఎవరైనా మన భూమి రికార్డులు మార్చేయవచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ యాక్ట్‌ని రద్దు చేస్తామన్నారు.

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతులకి సబ్సిడీపై యంత్రాలు (స్ప్రేయర్లు సబ్సిడీపై డ్రిప్పు ఇరిగేషన్ సబ్సిడీ ఎరువులు అందిస్తే ఈ ప్రభుత్వంలో అన్ని కనుగమరుగైపోయాయన్నారు. జూలైతో వైసీపీ అరాచక పాలన అంతమవుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి సంక్షేమాన్ని పున ప్రారంభిస్తామన్నారు. మహాశక్తి పదకం కింద మహిళలకు 18 ఏళ్ల నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం కింద ఇంట్లో చదువుకునే పిల్లలందరికీ ఏడాదికి 15000 రూపాయలు, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. అన్నదాత పాలన కింద ప్రతి ఏడాది రైతుకు 20వేల రూపాయలు, త్రాగునీటి సమస్య లేకుండా ఇంటింటికి మంచినీరు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు 50 సంవత్సరాలకే 4000 రూపాయలు పించను అమలు చేసేలా మేనిఫెస్టో రూపొందించామన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేసి పేదలను సంపన్నులను చేస్తామని తెలిపారు. బిజెపి జనసేన తెదేపా కూటమి ఉమ్మడి అభ్యర్థి శాసనసభ అభ్యర్థి నైనా నాకు, లోక్ సభ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ ని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. జనసేన నియోజకవర్గం కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఏలూరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**అడుగడుగునా నీరాజనం....**

ఎమ్మెల్యే ఏలూరికి కారంచేడు మండలంలో ప్రజలు అడుగడుగున నీరాజనం పలికారు. మహిళలు హారతులు ఇస్తూ ఆశీర్వదించారు. అభివృద్ధి ప్రదాత ఏలూరుకి దిష్టితీస్తూ... చల్లగా ఉండాలని అఖండ మెజారిటీతో గెలవాలని ఆకాంక్షించారు. వైసీపీ ప్రభుత్వం అరాచకాలను, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధిని తెలిపేలా రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందిస్తూ ఓట్ల అభ్యర్థించారు. జన సైనికులు, బిజెపి, తెదేపా కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమం టిడిపితోనే సాధ్యం

**- ఇంటూరి నాగేశ్వరరావు**

గుడ్లూరు, మేజర్‌న్యూస్: గుడ్లూరు మండలం పాజర్ల, పరకొండపాడు గ్రామాల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి



నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో సమస్యలను ఒక్కొక్కటిగా గుర్తుచేస్తూ, రాబోయే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అన్ని వాటన్నిటిని పరిష్కరిస్తామని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. టిడిపి కూటమి మేనిఫెస్టో అమలైతే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయి. మహిళలు, యువత, రైతులకు మేలు జరుగుతుంది. రాష్ట్ర మళ్ళీ అభివృద్ధి పథంలోకి నడుస్తుంది. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని నాగేశ్వరరావు కోరారు. వైసిపి నేతలు మళ్లీ మోసం చేయటానికి మీ ముందుకు వస్తున్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన సంపూర్ణ మద్యపాన నిషేధం, మెగా జాబ్ క్యాలెండర్, సిపిఎస్ రద్దు లాంటి హామీలు ఎందుకు అమలు చేయలేదో వారిని నిలదీయండి. వాళ్ల దోపిడీ గురించి కూడా అడగండి అని నాగేశ్వరరావు కోరారు. ఈసారి ఎన్నికలు చాలా కీలకం. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించబోయే ఎన్నికలు ఇవి. బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోండి. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలన్నారు. రెండు గ్రామాల్లో నాగేశ్వరరావుకు స్థానికులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన్నీరు ఆదిశేషయ్య, అత్యాల యేసురత్నం, కాకు రమేష్ గంగోలు లక్ష్మయ్య తదితరులు నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో నాయకులు ఉమ్మడిపాలు కోటేశ్వరరావు, సోమయ్య, మేకల మాల్యాద్రి, ఉమ్మనేని సుబ్బారావు, రావుల ఆదిశేషయ్య, అల్లం సుమతి, చెరుకూరి లక్ష్మయ్య, తానికొండ వెంకటేశ్వర్లు, రావుల సుబ్బానాయుడు, గంగోలు లక్ష్మయ్య, వేణు, తిలక మహేష్, సాదు హరినాథ్, మల్లెల సూర్యం, తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

**- టిడిపిలోకి మాజీ ఎ.యం.సి చైర్మన్ సుబ్బారావు**





దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు సూరే సుబ్బారావు వైసిపిని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దర్శిలోని డాక్టర్ లలిత్ సాగర్ నివాసం వద్ద దర్శి ఆర్యావైశ్య సంఘమ్ అధ్యక్షులు సూరే సుబ్బారావు వైసిపిని వీడి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని, ఆ నమ్మకంతోనే టిడిపిలో చేరుతున్నట్లు సూరే సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవతి మహానంది, బొగ్గావరపు సుబ్బారావు, అచ్యుత ప్రకాష్, బొట్ల కోటేశ్వరరావు, గుదే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చిన ఘనుడు జగన్‌రెడ్డి

## వారాహి విజయభేరి యాత్రలో ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్





రేపల్లె మేజర్‌న్యూస్: అవినీతి పునాదుల పైన అధికారం చేపట్టి రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చి అభివృద్ధికి దూరం చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని స్థానిక ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. శనివారం వారాహి విజయభేరి యాత్రలో భాగంగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే అనగాని మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి కొరకు పవన్ కళ్యాణ్ ఎంతో త్యాగం చేశారని దానికి అనుగుణంగానే ప్రస్తుత కూటమి ఏర్పడిందని చంద్రబాబు నాయుడు కష్టాలలో ఉంటే ఏమీ ఆశించకుండా సాయం చేయటానికి ముందుకు వచ్చిన పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వం ఎంతో గొప్పది అన్నారు రాజకీయాలలో ఏమీ ఆశించకుండా తన సొంత డబ్బులను హెచ్చించి రైతులను ఆదుకుంటూ చరిత్రలో సుస్థిర స్థానం పవన్ కళ్యాణ్ సాధించారని కొనియాడారు. జగన్‌రెడ్డి రైతులను యువతను మహిళలను మాయమాటలు చెప్పి మోసం చేసి అధికారం చేపట్టిన తర్వాత తన నిజస్వరూపాన్ని జగన్ రెడ్డి బయట పెట్టారని ఆరోపించారు. అమరావతి రాజధానికి 29 వేల మంది రైతులు 31వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ప్రభుత్వానికి ఇవ్వగా జగన్ రెడ్డి రాజధాని లేని రాష్ట్రాన్ని చేసి ఆ రైతులు ఉసురు కొట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సైకో పరిపాలనను అదో పాతాళానికి తొక్కడానికి అందరం సిద్ధపడాలని కోరారు. ఐదు సంవత్సరాల సైకో పరిపాలనలో రాష్ట్రం 30 సంవత్సరాల వెనక్కి వెళ్లిందని ఇలాంటి అవినీతిపరుడికి అధికారం అందిస్తే రాష్ట్రాన్ని ఇబ్బందులు పాలు చేస్తాడని రాష్ట్రంలో ఏ సామాజిక వర్గం కూడా సంతోషంగా లేదని ఆయన తెలిపారు. తెలుగు దేశం పార్టీ అధినేత కష్టాలలో ఉంటే మంచి పోరాట ప్రతిమ కలిగిన పవన్ కళ్యాణ్ ఎలాంటి వాటికి ఆశపడకుండా మద్దతు తెలపడం ఆయన మంచితనానికి నిదర్శనం అన్నారు. కూటమి ఏర్పడడానికి సహాయం చేసిన పవన్ కళ్యాణ్‌కు అనగాని కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ ప్రపంచానికి చాటి చెప్పిన నరేంద్ర మోడీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికలలో కూటమి అభ్యర్థులు రెండు లక్షల శాతం విజయం సాధిస్తారని రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఆయన తెలిపారు. మన ప్రభుత్వం రాగానే ప్రతి ఉద్యోగికి వాలంటీర్లకు పొరుగు సేవలు అందిస్తున్న వారికి ఒప్పంద సేవలు అందిస్తున్న వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జగన్ రెడ్డి నా ఎస్సీ నా బీసీ నా మైనార్టీ అంటూ మరోసారి మోసం చేయడానికి బయలుదేరారని అలాంటి అబద్ధపు ముఖ్యమంత్రిని ఎవరు నమ్మవద్దని కోరారు. దళితుల పైన దాడులు చేస్తుంటే ఎక్కడ స్పందించిన జగన్ రెడ్డి దుర్మార్గ పరిపాలన చేస్తున్నారని అన్నారు. దళితులకు బీసీలకు మైనార్టీలకు చంద్రబాబు నాయుడు పెద్దపేట వేస్తున్నారని అలాంటి వ్యక్తికి అందరం అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కూటమి అధికారంలోకి రాగానే నియోజకవర్గంలోని డ్రైనేజ్ నీటి సమస్య ఆరవ పల్లి తుమ్మల రహదారి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతి మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అద్భుతమైన నియోజకవర్గంగా రేపల్లెను తీర్చి దిద్దుతానని అనగాని తెలిపారు. రేపల్లె నియోజకవర్గంలో గంజాయి ఏరులై పారుతుందని దానికి నిదర్శనం రైల్వేస్టేషన్‌లో జరి గిన గర్భిణీ మానభంగం అని తెలిపారు. ప్రతి ఒక్కరు జగన్ రెడ్డి చేస్తున్న అవినీతి పరిపాలన గుర్తించి రానున్న ఎన్నికలలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు ఎంపీ అభ్యర్థిగా విద్యావంతులు మాజీ ఐపీఎస్ కృష్ణ ప్రసాద్‌కు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే అనగాని కోరారు.

# ఒంగోలు పార్లమెంట్ తెలుగు రైతు విభాగం కమిటి కార్యదర్శిగా కంచుకోటి బ్రహ్మయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ తెలుగు రైతు అనుబంధ విభాగ కమిటి కార్యదర్శిగా కంచుపాటి బ్రహ్మయ్యగా నియమితులై య్యారు. జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ నియామక పత్రాన్ని అందజేశారు. పదవి రావడంపై బ్రహ్మయ్య హర్షం వ్యక్తం చేశారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పని చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంచుకోటి బ్రహ్మయ్యకు పార్టీ శ్రేణులు అభినందనలు తెలియజేశారు.

# ధైర్యం నింపడానికే నేనొచ్చా



**మొదటి పేజీ తరువాయి** ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గుడివాడ మచిలీపట్నం రేపల్లె నియోజకవర్గంలో పేకాట గంజాయి ఇసుక దోపిడీల మీద పెట్టిన దృష్టి అభివృద్ధి పైన పెట్టలేదని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం తన అనుచరులకు గంజాయి ఇసుక పేకాట శిబిరాలు నిర్వహించుకోవడానికి అనుమతులు ఇచ్చి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడటానికి కారకులు అయ్యారని ఆ ఉసురు రానున్న ఎన్నికలు తగలకపోదని అన్నారు. గంజాయి వల్ల రైల్వేస్టేషన్లో నిండు గర్భిణీపై అత్యాచారం జరిగితే హెూం మంత్రి అనిత రెండు, మూడు అత్యాచారాలు జరుగుతాయని బాధ్యతారహితంగా మాట్లాడడం పేదల పట్ల వైసిపికి ఉన్న చులకన భావనన్నారు. ఆనాడు మానభంగం కేసులో దోషులకు కఠినమైన శిక్ష విధిస్తే ఇటీవల అమర్నాథ్‌గౌడ్ హత్య జరిగేది కాదని, తన అక్కను ఏడిపిస్తున్న వారిని ఎదుర్కొనేందుకే చిన్న పిల్లవాడిని అతి దారుణంగా పెట్రోల్ పోసి చంపించిన ఘనత వైసిపి ప్రభుత్వాన్నిదని ఆరోపించారు. రేపల్లె నియోజకవర్గ ఓటర్లు ఎన్నికలలో తమ సత్తా చూపి వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాలని, ఎమ్మెల్యే అభ్యర్థిగా అనగాని సత్యప్రసాద్, ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని జనసైనికులు, బిజెపి, టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు ఇరువురు అభ్యర్థులను గెలిపించాలని పవన్ కళ్యాణ్ కోరారు. రానున్న ఎన్నికలలో జనసేన బిజెపి బలపరిచిన కూటమి తెలుగుదేశం అభ్యర్థులు విజయం సాధించడంతో కూటమితోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మారనునుందని తెలియజేశారు.







# వైసిపి దుష్ప్రచారాలను నమ్మొద్దు

### ముస్లిం మైనారిటీలకు సంక్షేమ అభివృద్ధిని పున:ప్రారంభిస్తాం

### ముస్లిం యువతతో మీట్ విత్ ఎమ్మెల్యే ఏలూరి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ముస్లిం మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మైనారిటీ వర్గాలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదేనని తెలుగుదేశం జనసేన బిజెపి ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఏలూరి క్యాంప్ కార్యాలయంలో మీట్‌విత్ ఏలూరి కార్యక్రమానికి ఇంకొల్లు గ్రామానికి చెందిన ముస్లిం యువత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ బిజెపి, జనసేన, తెదేపా కూటమి అధికారంలోకి వస్తే ముస్లిం మైనారిటీ వర్గాలపై దాడులు జరుగుతాయని ముస్లిం మైనారిటీలకు ఉన్న 4శాతం రిజర్వేషన్ ఎత్తివేస్తారని మసీదులు ఈద్గాలపై దాడులు చేస్తారని వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. వైసిపి తప్పుడు ప్రచారాలను ముస్లిం మైనార్టీ సోదరులు నమ్మొద్దన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీ వర్గాల4శాతం రిజర్వేషన్ పై ఢిల్లీలో పోరాడి మరీ చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీది ముస్లిం మైనారిటీ సోదరులు హక్కులను సాధించారన్నారు. కంటికి రెప్పలా కాపాడే బాధ్యత ఓటమి ప్రభుత్వాన్నిదని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముస్లిం మైనారిటీలకు షాదీ ఖానాలు బరియల్ గ్రౌండ్స్ అభివృద్ధి చేస్తామని తెలిపారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ముస్లిం మైనారిటీ లకు సంక్షేమ పథకాలు దులహన్ పథకం కింద రూ.50వేలు ఇచ్చి ప్రోత్సహించామని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల తాయలాల క్రింద నిబంధనలతో కొద్దిమందికే ఈ పథకాన్ని అందిస్తున్నారు. రాబోయే సంకీర్ణ ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు 50 సంవత్సరాలకే 4000 రూపాయలు పెన్షన్ వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ అందిస్తామన్నారు.ప్రస్తుత ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో ఇంకొల్లులో ఒక్క అభివృద్ధి పని చేసింది లేదన్నారు. 86 కోట్లతో పాత మద్రాసు రోడ్డుని ఐదు నెలల్లో అభివృద్ధి చేయాల్సింది ఐదు సంవత్సరాలైనా చేయలేకపోయారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన ఈ రోడ్డుని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇల్లు లేని ముస్లిం మైనారిటీలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ళు కట్టిస్తామన్నారు. ఇంకొల్లులో ఆటోనగర్ ని ఏర్పాటు చేయిస్తాం, గ్రామంలో రోడ్లు డ్రైనేజీ త్రాగునీటి సమస్యలు 100% పూర్తి చేస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి తన సొంత బ్రాండ్లతో మద్యాన్ని ఏరులై పారించి వేల కోట్లు సంపాదించారన్నారు. ఎక్కడపడితే అక్కడ గంజాయిని విపరీతంగా అమ్ముతున్నారని, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని తెలి పారు. ముస్లిం మైనారిటీ యువత బాధ్యతగా తీసుకొని బిజెపి జనసేన తెదేపా కూటమిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి అయిన తనను లోక్‌సభ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని తమ అమూల్యమైన ఓటుతో సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముస్లిం మైనారిటీ నాయకులు ఎంపీటీసీ ఆయేషా బుడే, మస్తాన్, ఆరిఫ్, మాబాషా, బాబర్, జనసేన నాయకులు ఇంతియాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయంత్ అన్నకు జననీరాజనాలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులో శనివారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచారంలో పారిశ్రామికవేత్త, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబుకు టంగుటూరు ప్రజలు నీరాజనాలు పలికారు. జయంత్ బాబు రాజకీయాలలో ప్రవేశించిన తర్వాత తన సత్తా ఏమిటో మండల ప్రజలకు చూపించటంలో మండల ప్రజల దృష్టి జయంత్ అన్న నాయకత్వం శభాష్ అని మండల ప్రజలు జయంత్ అన్నకు నీరాజనాలు పలుకుతున్నారు. ఎలక్షన్ వచ్చినా జయంత్ అన్న నాయకత్వమే మాకు శిరోధారమని మండల టిడిపి కార్య కర్తల భావన. జయంత్ అన్న లో ఉత్సాహం, ఆకర్షణ, ప్రజలతో మమేకం, పోరాటపటిమా, వెనుతిరగని నైజం, కార్యకర్తలకు భరోసా, టిడిపి పార్టీ పట్ల క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా మండల ప్రజలలో బలమైన ముద్ర వేసుకుంది. అందుకే జయంత్ అన్న అంటే ప్రజల మనిషి, పార్టీ మనిషి అని జయంత్ అన్న నాయకత్వాన్ని జనం శిరసావహిస్తారు. జయంత్ అన్న ప్రతి ఎన్నికలలో అలుపెరగని పోరాట యోధుడు. పార్టీ పెద్దలను గౌరవించి వారిని ప్రోత్సహించి ముందుండి నడిపించే అందరివాడు, బెల్లం వంశానికే పేరు ప్రఖ్యాతులను నలు తీసిన వ్యాపింప చేస్తున్నా జయంత్ బాబు అని టంగుటూరు మండల ప్రజల భావన, టంగుటూరు గ్రామానికి పంచాయతీ సర్పంచ్ గావున్న సమయంలో పంచా యతీని అతి సుందరంగా తీర్చిదిద్ది ప్రజా సేవ కునిగా ప్రజల హృదయాలలో నిలిచిన వ్యక్తి జయంత్ బాబు. జయంత్ బాబు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవు లను అలంకరించాలని మండల ప్రజల చిరకాల ఆకాంక్ష.

## ఇంటింటి ఎన్నికల ప్రచారంలో కుందూరు కల్పనా రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పాదిలికొండ పల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని తిరుపతి పల్లె గ్రామంలో వైయస్సార్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అయినా కుందూరు నాగార్జున రెడ్డి భార్య అయిన కల్పనా రెడ్డి, గిద్దలూరు మండల పరిషత్ అధ్యక్షురాలు కడప లక్ష్మీ, మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదిలి కొండపల్లి గ్రామ పంచాయతీలోని ప్రతి గడపకు వెళ్లి ప్రతి గడపకు వచ్చిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మే 13వ తేదీన జరగబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి అయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కుందూరు నాగార్జున రెడ్డి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించవలసిందిగా పాదిలికుంటపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పాంప్లెట్ ఇస్తూ సంక్షేమ పథకాలు వివరిస్తూ జగన్ మళ్ళీ సీఎం చేసుకోవాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నా యకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు రాజీనా మా చేసిన వాలంటీర్లు, గృహ సారథులు, ప్రజలు పాల్గొన్నారు.

## జోరందుకున్న వైసీపీ ఇంటింటి ప్రచారం



కంభం, మేజర్‌న్యూస్: కంభం మేయర్ పంచాయతీ 6, 7 వార్డులో వైసిపి జగనన్న బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డికి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేస్తున్న కంభం గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కాపులకు ద్రోహం చేసిన జగన్ రెడ్డి: ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వంలో జనరల్ కేటగిరి పేదలకోటలో కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తే జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే కక్షపూరితంగా రిజర్వేషన్లను తొలగించి కాపులకు తీరని ద్రోహం చేశాడని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణ పరిధిలోని 6వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ శనివారం సాయంత్రం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటికి వెళ్లి మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తేనేటి కృష్ణ ప్రసాద్ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ హయాంలో కాపు కార్పొరేషన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ఇతర అగ్రవర్ణాల వారి కంటే వెనుకబడి ఉన్న కాపు సామాజికవర్గాన్ని ఆదుకునే ప్రయత్నంలో చంద్రబాబునాయుడు ఎంతో ముందు చూపుతో జనరల్ కేటగిరీ పేదల కోటాలో 5 శాతం రిజర్వేషన్లు కాపులకు కేటాయించారని తెలిపారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చీ రాగానే కుట్ర పూరితంగా ఆ రిజర్వేషన్లను తొలగించారని మండిపడ్డారు. కాపులకు 5శాతం రిజర్వేషన్ రద్దుతో గత ఐదేళ్లలో విద్యాసంస్థల్లో మరియు ప్రభుత్వ ఉద్యోగాల్లో కాపులకు తీరని అన్యాయం జరిగిందని గుర్తు చేశారు.జగన్ రెడ్డి చెబుతున్న సచివాలయ ఉద్యోగాల్లోనే దాదాపు 13వేల



ఉద్యోగాలు కాపు యువత కోల్పోయారని అన్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో కాపులకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు.కనీసం అలాంటి పోస్టులలో 5శాతం కూడా కాపులకు ఇవ్వకుండా జగన్ వివక్ష చూపించాడని రాజకీయంగా, విద్యాపరంగా, ఆర్థికంగా కాపులు ఎదగడం జగన్ రెడ్డికి ఏమాత్రం ఇష్టం ఉండదని గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

**క్రైస్తవ సోదరులను గుండెల్లో పెట్టుకుంటాం....**

రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే బీజేపీతో పొత్తుపెట్టు కోవడం జరిగిందని, కూటమి ప్రభుత్వం వస్తే క్రైస్తవులను ఇబ్బందులు పెడతామని వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని, క్రైస్తవ సోదరులను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటామని తెలిపారు. 2014లో బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా క్రైస్తవులకు ఎటువంటి సమస్యలు రానివ్వలేదన్నారు. క్రిస్మస్ కానుకలు, పాస్టర్లకు గౌరవ వేతనం, చర్చిల అభివృద్ధికి నిధులు ఇచ్చామని, తెలుగుదేశం పార్టీకి కులం, మతం,ప్రాంతీయ భేదాలు లేవన్నారు. తెలుగువారి శ్రేయస్సే టీడీపీ ధ్యేయమని, మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్న జగన్ తప్పుడు ప్రచారాన్ని దళిత సోదరులు నమ్మొద్దని అన్నారు.

**కార్మికులకు అండగా ఉంటాం...**

తమ కష్టంతో సమాజ నిర్మాణానికి చేయూతనిచ్చే శ్రామికుల హక్కులను కాపాడటంలో టిడిపి ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. 2024 ఎన్నికల మ్యానిఫెస్టోలో కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు ఈ సందర్భంగా గుర్తుచేశారు.వైసిపి ప్రభుత్వం మాదిరిగా ఒక చేత్తో సాయం చేసి మరో చేత్తో పదింతలు జరిమానాలతో తిరిగి లాగేసుకునే మాయలు చేయమని,రవాణా రంగ కార్మికుల కోసం డ్రైవర్ సాధికార సంస్థ ఏర్పాటు చేసి అన్ని వర్గాల డ్రైవర్లకు ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్, విద్యా రుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో అమలుచేసిన చంద్రన్న బీమా పథకాన్ని పునరుద్ధరించి అసంఘటిత కార్మికులందరికీ వర్తింపజేస్తామన్నారు.సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. భవన నిర్మాణ బోర్డును పునరుద్ధరిస్తామని, ముఠా కార్మికుల సంక్షేమానికి సైతం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నేతలు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

## తెదేపా తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం: టీడీపీ అభ్యర్థి కందుల





కొనకనమిట్ల,మేజర్ న్యూస్ తేదేపా అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి సాధిస్తుందని మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని చెరెడ్డివారి పల్లి, సిద్దవరం, చిన్నారి కట్ల, పెదారికట్ల గ్రామాలలో ఎన్నికల నిర్వహించారు. ప్రచార రథం పైనుంచి అభివాదం చేస్తూ ఓట్ల అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం జిల్లా కావాలంటే, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావాలంటే టిడిపి ప్రభుత్వం అధికారం లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టిడిపి అమలు చేసే ఆరు గ్యారెంటీ ల పథకాల గురించి వివరించారు. తొలత పూల మాలలు వేసి, సాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ మో రబోయిన బాబురావు, మాజీ మండల కన్వీనర్లు సప్పిడి రామలింగయ్య, తాతి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, వరి కోటి వెంకటరామిరెడ్డి, కే నరసింహారావు, పెరికే సుఖదేవ్, బిసి సెల్ నాయకులు ఎం కాటమరాజు, అంకాల రోశయ్య, నాయకులు కిలారి బొంతయ్య, వల్లూరి బ్రహ్మయ్య, బిజెపి మండల కన్వీనర్ కిలారి శ్రీను, బాపతి కృష్ణారెడ్డి,మూలే చెన్నారెడ్డి, ముత్యాల వెంకటరావు, అంబటి సుబ్బారావు,ఉండేలాగోవిందరెడ్డి, దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బరిగేబాలయ్య వెంకట నరసయ్య పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పెదరికట్ల, సిద్దవరం గ్రామాలలో కార్యకర్తలు నాయకులు టిడిపి అభ్యర్థి కందులు నారాయణరెడ్డికి ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు.

## ఉగ్ర సమక్షంలో టీడీపీలోకి చేరికలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని కనిగిరి తెలుగుదేశం అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. శనివారం వెలిగండ్ల మండలం మండల కేంద్ర మాజీ వైఎస్ఆర్సిపి పార్టీ సర్పంచ్ సోము చౌడారెడ్డి ఆధ్వర్యంలో ఎర్రం రెడ్డి వెంకటేశ్వర్లు, పుల్లారెడ్డి బ్రహ్మయ్య, సుబ్బారెడ్డి, ఆరు కుటుంబాలు వైఎస్ఆర్ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో ఉగ్ర నరసింహ రెడ్డి సమక్షంలో చేరారు. వీరందరికీ తెలుగుదేశం పార్టీ ఖండాలు కప్పి పార్టీలో ఉగ్ర నరసింహారెడ్డి చేర్చుకున్నారు. మండలంలో వైఎస్ఆర్ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరుటకు చాలామంది సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తుంది.

# కూటమి అభ్యర్థులను గెలిపించండి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు పంచాయతీలోని ఉలవపాడు,కొల్లూరుపాడు దళితవాడల్లో,బీసీ కాలనీలో టిడిపి- జనసేన - బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య శనివారం ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో భాగంలో కాలనీవాసులు సౌజన్యకు హారతి ఇచ్చి బొట్టుపెట్టి ఆహ్వానించారు.కం దుకూరు నియోజకవర్గం టిడిపి,బిజెపి, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నాగేశ్వరరావును ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి వేమూరి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఆమె అభ్యర్థించారు.ఈ దుర్మార్గపు పాలనకు స్వస్తి చెప్పి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను ఆమె కోరారు.తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు పథకాల గురించి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు. కందుకూరు నియోజకవర్గం అబ్జర్వర్ కె కుసుమ కుమారి మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో ఎస్సీలు ఇబ్బందులకు గురయ్యారని, కార్పొరేషన్ లోన్లు నిర్వీర్యం అయ్యాయని,చంద్రబాబు నాయుడు పాలనలో నిరుద్యోగులకు సబ్సిడీతో కూడిన లోన్లు ఇచ్చారని,చంద్రబాబు అమలు పరుస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి ఆమె వివరించారు ఇంటూరి అందరికీ అందుబాటులో ఉంటారని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారన్నారు. రాబోయే కాలంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇచ్చి కుటుంబాలను ఆర్థికంగా ఎదగడానికి తెలుగుదేశం ప్రభుత్వం ముందుంటుందని ఆమె తెలిపారు. కందుకూరులో ఇంటూరి నాగేశ్వరరావు,నెల్లూరులో వేమిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు,పట్టణ అధ్యక్షుడు అంచు పోగు వాసు,ఎంపీటీసీ దార్ల యల్లమందమ్మ,మండల తెలుగు యువత తొట్టెంపూడి మాల్యాద్రి,బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఓగుబోయిన



యానాది,దాసరి వెంకటరావు, చిరితోటి గిరి,చింతల సింగయ్య,కోట వీరయ్య,రావి నూతల నరసింహం,రావినూతల కనకారావు,రావి నూతల రవి,వెలిచెర్ల ప్రభాకర్,గద్దల యోహాన్,దామ తోటి కొండయ్య, మర్రిభోయిన శ్రీహరి,అమ్మనబ్రోలు శ్రీనివాసులు, మరిభోయిన మాల్యాద్రి,కనపర్తి సింహాద్రి, వెలిచర్ల రమేష్,అమ్మనబ్రోలు రవి,ఎందేటి శ్రీహరి,అమ్మనబోలు ప్రసాదు,బడితల రమేష్,ఎస్ ఎం భాషా,షేక్ రంతుల్లా,సంఘా పాండురంగా రావు,మండల మహిళా మండలి అధ్యక్షురాలు సన్నెబోయిన ప్రభావతి,పి రాణెమ్మ,కందుకూరు పట్టణ మహిళ అధ్యక్ష కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలి పనులను పరిశీలించిన ఏపీడి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గురువారెడ్డి పాలెం గ్రామంలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులను శనివారం డ్వామా ఒంగోలు క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పాలేటి వెంకటస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన కొలతలు ప్రకారం పని చేసి కూలీలకు 300 రూపాయల వేతనం తగ్గకుండా చూడాలని ఎండలు తీవ్రంగా ఉన్నందువలన పని ప్రదేశంలో టెంట్స్ ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ అందజేయాలని కోరారు. అలాగే మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా ఏపీవో వాసంతి, టిఏలు, ఎఫ్ఏలు, బిఎఫ్‌టి మేట్ మెట్స్ తదితరులు పాల్గొన్నారు.



## వడదెబ్బతో వృద్ధ పెన్షన్ దారుడు మృతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ 10వ వార్డులో ఘటనలో బాధిత కుటుంబాన్ని గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి పరామర్శించారు. గిద్దలూరు నగర పంచాయతీ 10వ వార్డులోని అంకాలమ్మ వీధికి చెందిన గురుస్వామి (70) అనే వృద్ధ ఫించన్ దారుడు బ్యాంకు చుట్టూ తిరుగుతూ వడదెబ్బ కారణంగా మృతి చెందాడు. ఈ సందర్భంగా గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి మృతదేహాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## ఉద్యాన పంటలపై దృష్టి సారించాలి

### - బత్తాయి తోటలను పరిశీలించిన సంజీవరావు

పామూరు, మేజర్‌న్యూస్: ఉద్యాన పంటలపై దృష్టి సారించేందుకు రైతుల్లో అవగాహన తీసుకురావాలని ఉపాధి హామీ పథకం ఉద్యాన శాఖ డ్వామా జిల్లా మేనేజర్ వేము సంజీవరావు అన్నారు. ఉపాధి హామీ పథకం కింద సాగుచేసిన బత్తాయి తోటలను శనివారం మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాలకు 7000 ఎకరాలలో ఉద్యాన పంటలు సాగు చేసేందుకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఉద్యాన పంటలు సాగు చేయాలనుకున్న రైతులు ఉపాధి హామీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ బి.మాల్యాద్రి, టెక్నికల్ అసిస్టెంట్లు టి.దివ్యవాణి, రవి పాల్గొన్నారు.



## రిజర్వేషన్ రద్దు చేస్తామంటున్న బీజేపీకి కొమ్ము కాస్తారా?

### - వైసీపీ మైనార్టీ కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్

మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తీసుకువచ్చిన 4 శాతం రిజర్వేషన్ విధానాన్ని తాము అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని ప్రకటించిన బీజేపీకి కొమ్ము కాసే టిడిపి మైనార్టీ సోదరులు ఆత్మపరిశీలన చేసుకోవాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ అన్నారు. శనివారం సాయంత్రం ఆయన తనకార్యలయంలో మాట్లాడుతూ చంద్రబాబు ఐదేళ్ళ పాలనలో ఒక్క ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన మంత్రి లేదని, ఒక్క ముస్లిం ఎమ్మెల్యే కూడా లేడన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి చంద్రబాబు బడ్జెట్‌లో కేవలం రూ.1000 కోట్లు కేటాయిస్తే, సీఎం జగన్ ప్రభుత్వం 2021-22 బడ్జెట్‌లో రూ.3,122 కోట్లు, 2022-23లో రూ.3,662 కోట్లు, 2023-24లో రూ.4,203 కోట్లు కేటాయించారని వివరించారు. టీడీపీ ప్రభుత్వంలో గుంటూరులో జరిగిన నారా హమారా సభలో తమ హక్కుల కోసం ముస్లిం ప్రజలు ప్రశ్నిస్తే వారిపై దేశ ద్రోహం కేసు బనాయించిన ఘనుడు చంద్రబాబు అన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకున్న టీడీపీ కి ముస్లింలను ఓటు అడిగే హక్కు లేదని తెలిపారు. అందుకే ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం సోదరులు, సోదరిమణులు వైసీపీకి ఓటు వెయ్యాలని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సయ్యద్ గఫార్, సయ్యద్ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి కూటమిని గెలిపించుకుందాం



చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమిని గెలిపించుకుందామని ఈ పార్టీ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని ఈపూరుపాలెం గ్రామ పరిధిలోని యూసఫ్ నగర్‌లో శనివారం ఉమ్మడి కూటమి నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మద్దులూరి మాలకొండయ్య ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటేశ్వర్లు, గుద్దంటి చంద్రమౌళి, అందే ఉమామహేశ్వర రావు, అవ్వారు సాంబయ్య, సయ్యద్ ముతహార్, కొమ్మనబోయిన వీరయ్య తదితర టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నాగంబొట్లపాలెంలో వైసీపీకి భారీ షాక్

### - టిడిపిలో చేరిన దారం వెంగల్ రెడ్డి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగంబొట్లపాలెం గ్రామ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దారం వెంగల్ రెడ్డిని డాక్టర్ గొట్టిపాటి లలిత సాగర్ తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. నాగంబొట్లపాలెం



తెలుగుదేశం పార్టీ బీసీలు సంఘం నాయకులు పాశం సూరిబాబు, పిన్నిక రమేష్ లు ఆధ్వర్యంలో లలిత్ సాగర్, మాగుంట రాఘవ రెడ్డిలు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇప్పటికే ఈ గ్రామంలో ఇటీవలే మాగుంట శ్రీనివాస్ రెడ్డి కుమారుడు రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామ వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ హేబేల్ రాజు, ఎస్.కోటిరెడ్డి, కుప్పం పెద్దకోటయ్యలు పార్టీ మారి వైఎస్ఆర్‌సీపీకి షాక్ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు మనం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, వల్లభనేని సుబ్బయ్య, సీనియర్ నాయకులు ఆర్.వెంకటరావు, విసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తి ప్రభుత్వ హాస్పిటల్‌కు రూ.20 లక్షలు విలువచేసే పరికరాలు అందజేత

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి ప్రభుత్వ హాస్పిటల్ (సి.హెచ్.సి.)కి ఏపి మిడివెస్టు గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు మిడివెస్టు గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సి.యస్.ఆర్.ఫండు క్రింద రూ.20 లక్షలు విలువ చేసే హాస్పిటల్ పరికరాలను అందజేసినట్లు చీమకుర్తి సి.హెచ్.సి.,హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టరు. వేణుగోపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టరు.వేణుగోపాల్



రెడ్డి మాట్లాడుతూ మిడ్‌వెస్టు గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చాలా పెద్ద మొత్తంలో హాస్పిటల్‌కు సంబంధించిన పరికరాలు అందజేయటం పట్ల మిడ్‌వెస్టు గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్ యజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. గ్రానైట్ కంపెనీ చేసిన ఈ సహాయానికి పేద ప్రజలకు వైద్య సేవలు అందించటంలో చాలా ఉపయోగపడుతుందన్నారు. రూ.20 లక్షలు విలువ చేసే పరికరాలు 2 ఆపరేషన్ థియేటర్ లైట్స్, 2 ఆపరేషన్ థియేటర్ టేబుల్స్, 2 లేబర్ రూమ్ టేబుల్స్, 4 ఐ.సి.యు మంచాలు, 1 ఫోటోథెరఫీ యూనిట్, 3 ఓ.టి.లు, 4 ఎగ్జామ్ టేబుల్స్, 6 ఎక్స్‌రే వ్యూ బాక్స్‌లు, 1 డెలిబిరేటర్, 2 ఏ.సి.లు, 4 కంప్యూటర్లు మరియు 2 ప్రింటర్స్, 1 వాషింగ్ మిషెన్, రూ.3.50 లక్షలు విలువ చేసే ముక్కు, చెవి, గొంతు ఆపరేషన్‌కు సంబంధించిన పరికరాలు, 4 ఎగ్జామినేషన్ లైట్స్ అందించినట్లు డాక్టరు.వేణుగోపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ కంపెనీ ప్రతినిధులు దామోదర్ రెడ్డి, ఏ.ఓ.శ్రీనివాస్ మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జనాధరణ పొందుతున్న ఎంఎం కొండయ్య

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్యకు రోజు రోజుకు జనాధరణ పెరుగుతూనే ఉంది. మండలంలోని వాడరేవు గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు శనివారం పిక్కి నారాయణ, నర్రా బ్రహ్మయ్య, మారుబోయిన ప్రేమ్‌చంద్ రెడ్డి, వడ్లమూడి సుబ్బారావు, మారుబోయిన ఏడుకొండల రెడ్డి, పిక్కి రాంబాబుల ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా 50 ఆటోలలో వాడరేవు గ్రామస్థులు కొత్తపేట టిడిపి కార్యాలయానికి చేరుకుని ఎంఎం కొండయ్యను, యువనేత మహేంద్రనాధ్, గౌరీ అమర్నాధ్‌లను మర్యాద పూర్వకంగా కలుకున్నారు. వీరందరినీ ఎంఎం కొండయ్య పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఉమ్మడి కూటమి విజయంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.ట

## ఆమంచిని కల్సిన డైయింగ్ ప్రవీణ్

చీరాల, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌ను డయింగ్ ప్రవీణ్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక శృంగారపేటకు చెందిన డైయింగ్ ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆమంచి కృష్ణమోహన్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్‌కు డైయింగ్ ప్రవీణ్ దుశ్వాలవా కప్పి తన పూర్తి మద్దతును తెలిపి, కాంగ్రెస్ విజయానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్య క్రమంలో కనపర్తి బజ్జిబాబు, దిలీప్‌కుమార్, దేవ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఫ్యాన్‌కు ఓటేసి కరణంను గెలిపిద్దాం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబును ఎమ్మెల్యేగా గెలిపిద్దాం అని నాయకులు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో



భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 13, 14, 15 వార్డులలో కరణం వెంకటేష్‌బాబు విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్‌బాబు, 14వ వార్డు కౌన్సిలర్ చుక్కా నాగలక్ష్మి, 15వ వార్డు కౌన్సిలర్ దాసరి శారదా రామకృష్ణలు మాట్లాడుతూ వైసీపీ విజయం రాష్ట్ర ప్రజలకు సుభిక్షమని గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో బొమ్మి ఇజ్రాయిల్, బీరక సురేంధ్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

# కూటమిని గెలిపించండి

## - చంద్రన్న ప్రభుత్వాన్ని స్థాపించుకుందాం

## - ఎన్నికల ప్రచారంలో మాగుంట కుటుంబ సభ్యులు

కొండపి, మేజర్‌న్యూస్: సైకిల్ గుర్తు కు ఓటు వేసి రాష్ట్ర సంక్షేమాన్ని గెలిపించాలని ఒంగోలు తెదేపా ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి కోడలు చందన రెడ్డి అన్నారు. ఆమె శనివారం కొండపి పట్టణంలో నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పట్టణంలోని దుకాణ దారులతో పాటు, సాధారణ మధ్య తరగతి



కుటుంబాల ప్రజలను కలిసి తెలుగు దేశం పార్టీకి ఓటు వేసి ఎంపిగా మాగుంట శ్రీనివాసుల రెడ్డిని, కొండపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని గెలిపించాలని అభ్యర్ధించారు. అంతే కాక గడిచిన 5 ఏళ్ల పాలనలో రాష్ట్రం వెనుకబడిన విషయాన్ని గుర్తు చేశారు. నిత్యఅవసరాలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు భారీగా పెరగడంతో ప్రజలు ఇబ్బందులు ఎద్దురుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో నిరుద్యోగం పెరిగిందని విమర్శించారు. ఒక డిఎస్సీ కూడా నిర్వహించలేదని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు గెలిస్తే, రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు వస్తాయని, తొలి సంతకం డిఎస్సీ మీదనే చేస్తారని ఆమె చెప్పారు. అంతే కాక ఉద్యగులను సైతం వైసీపీ ప్రభుత్వం ఇబ్బంది పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఇవన్నీ గమనించి సంక్షేమ సారధి, రాష్ట్ర అభివృద్ధి ప్రధాత చంద్రబాబు ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్ తరాలు బాగుండాలంటే చంద్రబాబును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయపాటి సీతమ్మ, స్థానిక నాయకులు బి.సోమయ్య, సుబ్బరామయ్య, పలువురు మహిళా నాయకులు, తెదేపా అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

## - 87 కుటుంబాలు టీడీపీలో చేరిక

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో టీడిపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 11 వార్డు దేవాంగ నగర్‌కు చెందిన 27 కుటుంబాలు, మంగళమాన్యంకు చెందిన 21 కుటుంబాలు, పామూరు మండలం మోపాడు కు చెందిన 8 కుటుంబాలు ,వెంగంగుంట కు చెందిన 21 కుటుంబాలు, వెలిగండ్లకు చెందిన 10



కుటుంబాలు వైసీపి వీడి టీడీపి ఎమ్యెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో శనివారం టీడీపిలో చేరారు. ఈ సంధర్భంగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడా కూడా ఒక్క అభివృద్ధి పని కనిపించదని అన్నారు. ఎన్డీఏ కూటమి విదుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తుందని పేర్కొన్నారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న ట్రిపుల్ ఐటి ,రైల్వే నిర్మాణం ,నిమ్జ ,వెలిగొండ ప్రాజెక్టు, ఇంటింటికి కుళాయి నీరు వంటి సమస్యలు పరిష్కరిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి టీడీపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, శ్యామల కాశిరెడ్డి, ఎమ్.వెంకటరెడ్డి, ఎమ్.చెంచిరెడ్డి, రిజ్వాన్, కాశయ్య తదితరులు ఉన్నారు.

# ప్రజాగళం సభకు తరలిన టిడిపి శ్రేణులు

దొనకొండ, మేజర్‌న్యూస్: దర్శిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన ప్రజాగళం సభకి దొనకొండ మండలంలోని అన్ని గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుంచి వాహనాల్లో భారీ ర్యాలీగా తరలి వెళ్లారు.

# మళ్లీ జగనన్నను గెలిపించుకుందాం

## - ఎన్నికల ప్రచారంలో కదిరి బాబురావు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఇంటింటికి సంక్షేమపథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి వైసీపీ అభ్యర్థులు ఎమ్మెల్యేగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని మాజీ శాసనసభ్యులు, వైసీపీ నాయకులు కదిరి బాబురావు ప్రజలను కోరారు. శనివారం మండలంలోని అంబవరం, కొత్తపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటింటికి తిరిగి వైసీపీ సంక్షేమ పథకాలు మేనిఫెస్టో కరపత్రాలు అందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ అధికారం చేపట్టడం ఖాయమని గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చి గత ఐదు సంవత్సరాలుగా అవినీతిరహిత పారదర్శక పాలన అందించి ప్రజల ముంగిట సంక్షేమపాలన అందించారని మరలా సంక్షేమపథకాలు అమలు కావాలన్నా గడపగడపకు సంక్షేమం అందించాలన్న వైసిపిని ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలు ప్రతిఒక్కరు సంక్షేమపాలనకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి అండగా నిలబడి వైసీపీ అభ్యర్థులు దద్దాలనారాయణ యాదవ్, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను ఫ్యాను గుర్తుపై ఓటువేసి భారీమెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కదిరిబాబురావు వెంట ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, మండల వైసీపీ అధ్యక్షుడు



బి.వెంకటయ్య, మండల జెసియస్ కన్వీనర్ బి.తిరుపతిరెడ్డి, వైస్ ఎంపిపిలు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, సర్పంచులు ముత్యాల భారతి నారాయణరెడ్డి, షేక్ ఖాదరబీబుజ్జి, బొట్లా చిరంజీవి, మాజీ జడ్పిటిసి కమ్మనేతి సుబ్బమ్మ వెంకటేశ్వర్లు, భైరవకోన చైర్మన్ సిద్దు రమణారెడ్డి వెంకటరెడ్డి,ఎంపిటిసి యం.పి.గురవయ్య, యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య, నాయకులు పాలగుల్ల మల్లికార్జునరెడ్డి, నల్లి నరసింహులు, బత్తుల శ్రీనివాసులు, హ్యూమన్ రైట్స్ గౌస్ బాషా, బసివి శేఖర్, జమకాల అనిల్, వి.బైలు సుధ, డాన్ శ్రీను, తోట అశోక్, పులి మాల్యాద్రి, యస్.వాసు, పద్మనాభం, అద్దంకి రమణయ్య, టి.రమేష్, టి.రమణయ్య, ఖాజా, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుపై ఓటు వేయండి.. అశోక్ రెడ్డిని గెలిపించండి

## - ఇంటింటి ప్రచారంలో అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు పంచాయతీలోని బురుజుపల్లె గ్రామంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా



గ్రామంలో ఇంటింటికి తిరిగి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గిద్దలూరు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాస రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో తెలుగుదేశం హయాంలో అశోక్ రెడ్డి కృషితో గ్రామాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందని, నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే ఎన్డీయే కూటమికి మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కదిరి బాబురావు వ్యవసాయ విద్యార్థుల జాతీయసేవా పథకం ప్రారంభం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థుల జాతీయ సేవాపథకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. శనివారం శిలంవారిపల్లెలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ నున్నా త్రిమూర్తులు ప్రారంభించారు. అనంతరం డీన్ మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థులు జాతీయ సేవాపథకం కార్యక్రమం వారం రోజులపాటు నిర్వహించడం అభినందనీయమని ప్రతిరోజూ రోజుకొక కార్యక్రమం నిర్వహిస్తారని గ్రామస్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని



కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులకు విద్యార్థులు తయారు చేసిన వానపాముల ఎరువు, జీవన ఎరువులు, ఆకుకూరలు పంపిణీ చేశారు. జాతీయ సేవాపథకం కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ఇంచార్జి డాక్టర్ ఎస్.జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కదిరి సమక్షంలో వైసీపీలో పలువురు చేరిక

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు గ్రామానికి చెందిన జమకాల అనిల్ సహా పలుకుటుంబాలు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు కదిరి బాబురావు సమక్షంలో శనివారం తెలుగుదేశం నుండి వైసీపీలో చేరారు. ఈసం దర్భంగా పార్టీలో చేరినవారికి కదిరి బాబురావు కండువాలు వేసి ఆహ్వానించి రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపుకోసం కష్టపడి పనిచేయాలని రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ఎంపీగా చెవిరెడ్డి



భాస్కరరెడ్డి, ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్ భారీ ఆధిక్యంతో గెలుస్తున్నారని కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికి తగిన గుర్తింపు ఉంటున్నట్లు తెలిపి పార్టీలో చేరినవారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వి.బైలు మాజీసర్పంచులు నల్లి నరసింహులు, బత్తుల శ్రీనివాసులు, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

# పోస్టల్ ఓటింగ్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్ దినేష్ కుమార్

కొండపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో పోస్టల్ ఓటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పరిశీలించారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పోస్టల్ ఓటింగ్ కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. మొదటి రోజు పివో, ఏపివోలు ఓటు హక్కు వినియోగించు కున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని 6 మండలాల పివో, ఏపివోలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆదివారం ఓపివోలు, సోమవారం



డ్రైవర్లు పోస్టల్ ఓటు హక్కు వినియోగించుకుంటారని ఆర్‌వో ఆరవ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో శనివారం పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పరిశీలించారు. ఆయన వెంట ఏఈఆర్‌వో కిరణ్ కుమార్, సిబ్బంది వున్నారు.

# పుట్టిన రోజున బియ్యం బహూకరణ

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వాకర్స్ అసోసియేషన్ సభ్యుడైన గోలి మల్లిఖార్జునుడు పుట్టిన రోజున గుడిలో అన్నదానం నిమిత్తం బియ్యం బహూకరించారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం గోలి మల్లిఖార్జునుడు జన్మదినం సందర్భంగా పేరాల శ్రీభద్రావతి సమేత భావనారుషి స్వామి గుడిలో అన్న దానం



చేసేందుకు బియ్యం బస్తా అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో గరల్స్ హైస్కూల్ సెంటర్‌లోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి గుడి వద్ద చల్లని మజ్జిగను సభ్యులందరూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజనేయుడు, నారాయణమూర్తి, తిరుపతిరావు, బ్రహ్మానందం, స్వామి, శివాంజనేయప్రసాద్, లాల్, శ్రీకృష్ణప్రసాద్ తదితర వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మా నాన్నను ఆశీర్వదించండి

## కందుల కుమార్తె కందుల నందిని

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ : మా నాన్న కందుల నారాయణరెడ్డిని మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా అఖండ మెజార్టీతో గెలిపించాలని మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి కుమార్తె కందుల నందిని కోరారు. శనివారం మండలంలోని వాగమడుగు గ్రామం లో ఆమె ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ టిడిపి అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాను ఎన్నికల్లో ఎంపీగా మా గుంట శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డినీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మారబోయిన బాబురావు యాదవ్, మాజీ ఎంపీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కందుల సమక్షంలో 10 కుటుంబాలు టిడిపిలో చేరిక

పొదిలి,మేజర్ న్యూస్ : మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు మల్లవరం వెంకట్రావు ఆధ్వర్యంలో మండలంలోని మల్లవరం, కష్టాలపల్లి గ్రామాలకు చెందిన 10 వైసీపీ కుటుంబాలు మార్కాపురం టిడిపి అభ్యర్థి కందులు నారాయణరెడ్డి సమక్షంలో శనివారం టిడిపి తీర్థపుచ్చు కున్నారు. పార్టీలో చేరిన మల్లవరం విద్యా కమిటీ చైర్మన్ రెడ్డెబోయిన నరసింహారావు యాదవ్, రెడ్డబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎర్రముడి చిన్న సుబ్బారావు, ఎర్రముడి సుబ్బయ్యలకు కందుల నారాయణరెడ్డి పార్టీ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.



# చీమకుర్తిలో పోలీస్ కవాతు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు మేమున్నామని భరోసా ఇచ్చేందుకు పోలీసులు కవాతు నిర్వహిస్తున్నారు. శనివారం చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు ఆధ్వ ర్యంలో మండలంలోని పి.నాయుడు పాలెం, పాటిమీద పాలెం, పల్లామల్లి, ఇలపావు లూరు, గాడిపర్తివారి పాలెం, చంద్రపాడు గ్రామాలల్లో కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని, ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించే వారికి తగిన చర్యలు తప్పవని సందేశం ఇచ్చేందుకు కవాతు నిర్వహిస్తున్నామని, ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని ఎస్.ఐ.కృష్ణయ్య ప్రజలకు పిలుపునిచ్చారు.



# సైకిల్ గుర్తుకు ఓటేసి టిడిపి ని గెలిపించండి

## - కంబాలదిన్నె ఎన్నికల ప్రచారంలో జయసింహారెడ్డి

పామూరు, మేజర్‌న్యూస్: టీడీపీ ఉమ్మడి అభ్యర్థులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఆశీర్వదించి సైకల్ గుర్తుకు ఓటువేసి టిడిపిని గెలిపించాలని టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కుమారుడు ముక్కు జయసింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న జయసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్ర బాబునాయుడు నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతో సాధ్యమని ప్రజలు ఆశీర్వ దించి టీడీపీ అభ్యర్థులను సైకిల్ గుర్తు మీద ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామకమిటీ అధ్యక్షులు మన్నం రమణయ్య, గోళ్ళ వీరబాబు, ఏలూరి నరసింహారావు, గోళ్ళ రాఘవనాయుడు, ఏలూరి మహేష్, గోళ్ళ రమణయ్య, పిచ్చాల తిరుపతిరెడ్డి, పిచ్చాల నారాయణరెడ్డి, గోళ్ళ మాల్యాద్రి నాయుడు, మల్లెల శ్రీనివాసులు, కోలా కృష్ణమూర్తి, నీలం సురేష్, గోవిందమ్మ, యాదాల చెన్నకేశవులు, ఓరుగంటి సుబ్బమ్మ పాల్గొన్నారు.



# పింఛన్ల కోసం బ్యాంకు వద్ద వృద్ధులు పడిగాపులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు దివ్యాంగులకు వితంతువులకు వారి జీవనానికి అందించే రూ.3వేలు సచివాలయాల సిబ్బందిచే కాకుండా నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో వృద్ధులంతా బ్యాంకులు చుట్టూ తిరుగుతూ చాలా ఇబ్బందులకుగురవుతున్నారు. వివరాల్లోకి వెళితే అధికార పార్టీ ప్రతి గ్రామ సచివాలయాల్లో వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేసేవారు. ఎన్నికల సమయంలో అధికార పార్టీకి వాలంటీర్లు ప్రచారం చేస్తారని ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడంతో వాలంటీర్లు ద్వారా పింఛన్లు పంపిణీ జరగలేదు. ఎన్నికల కమిషన్ మాత్రం సచివాలయాల సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేయవచ్చని ఆదేశాలు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ మొదట ఇచ్చిన ఆదేశాలు పాటించి లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బు జమ చేశారు. దీంతో బ్యాంకులో ఖాతాలు ఉన్న వృద్ధుల ఖాతాలో ఈ కేవైసీ చేయకపోవడం ఆధార్ కార్డుకు ఎకౌంటు నెంబర్‌కి అనుసంధానం కాకపోవడం వల్ల బ్యాంకు ద్వారా పింఛన్లు తీసుకునే వారికి డబ్బు డ్రా చేసుకునే అవకాశం లేకుండా పోయింది. బ్యాంకు విధానాల ప్రకారం అన్ని సక్రమంగా ఉంటేనే ఎవరి ఖాతాలో డబ్బులు వారికి జమచే సు కోవాలన్న డ్రా చేసుకోవాలన్న బ్యాంక్ విధివిధానాలు సక్రమంగా ఉంటేనే ఖాతాదారులు బ్యాంకులో లావాదేవీలు జరుపుకునే అవకాశం ఉంటుంది అలా లేకపోవడంతో పింఛన్లు తీసుకునేందుకు వచ్చిన వృద్ధులు నానా అవస్థలు పడుతున్నారు ఒకవైపు 45 డిగ్రీల ఉష్ణోగ్రత ప్రభావము వలన వృద్ధులంతా వేసవి తాకిడికి వడగాల్పులకు పోతున్నారు. ఈ విషయంలో అధికార పార్టీపైప్రతిపక్ష నాయకులు ప్రతిపక్ష నాయకులపై అధికార పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారే తప్ప వృద్ధులైన పింఛన్లు తీసుకునే వికలాంగులు ఇదంతువులు ఇంట్లో నుంచి బయట తిరగలేని వారు నానాయాతన పడుతున్న ఎవరు ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్రిపురాంతకం శాఖ మేనేజర్ వారిని సూర్య విలేకరి ప్రశ్నించగా ప్రభుత్వ ఆదేశానుసారం ఎవరి అకౌంట్లో డబ్బు ఉంటే వారికి అందజేస్తున్నామని బ్యాంకుకు వచ్చిన వృద్ధులకు కూర్చునేందుకు కుర్చీలు దాహం తీర్చేందుకు తాగునీరు ఏర్పాటు చేశామని మేనేజర్ శివరామకృష్ణ అన్నారు. బ్యాంకులో ఖాతాదారుల లావాదేవీలు సక్రమంగా లేకపోవడం వల్ల ఖాతాలు నిలిచి పోయాయని తిరిగి అందుకు సంబంధించిన ఆధార్ ఖాతా పుస్తకాలను జిరాక్స్ కాపీలను ఖాతాదారులను తీసుకొని వాటిని వెంటనే సరిచేసి వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఇతర ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్యాంకు సేవలను అందిస్తున్నామని బ్రాంచ్ మేనేజర్ శివరామకృష్ణ అన్నారు. ఈ విషయంలో తమ వంతు బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తున్నామని మేనేజర్ శివ రామకృష్ణ అన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టరు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి ప్రభుత్వ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టరు ఆర్.గోపా లకృష్ణ తనిఖీ చేశారు. ఆర్.ఓ.తో పాటు చీమకుర్తి తహశిల్దారు మరియు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీకి షాక్

## - ముత్తుముల సమక్షంలో 50 కుటుంబాలు చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో వెల్లుపల్లె గ్రామ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు గర్రె శ్రీనాథ్, వైసిపి నాయకుడు, సచివాలయ కన్వీనర్ వీరంరెడ్డి హనుమంత రెడ్డి గ్రామంలోని 50 కుటుంబాలతో సహా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు మండలంలో అశోక్ రెడ్డికి భారీ మెజార్టీ తధ్యమని, ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరం కృషి చేస్తామన్నారు.



# 9వ బ్లాకు ప్రచారంలో ముస్లిం నాయకులు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎన్నికల ప్రచార భాగంగా మార్కాపురం పట్టణానికి చెందిన పెద్దలు ముస్లిం మైనార్టీలు 9 బ్లాక్ నూరాని మజీద్ బ్లాక్‌లో పాల్గొన్నారు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్న రాంబాబుకి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి గెలుపు కొరకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించవ లసిందిగా ముస్లిం మైనార్టీలకు ప్రతి గడపకు మమేకమవుతూ, గెలుపు కొరకు పాల్గొన్న మార్కాపురం పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీ పెద్దలు ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ అలీ బేక్ డాక్టర్ మక్బూల్ బాషా గౌస్ మొద్దీన్, వార్డు కౌన్సిలర్ సిరాజ్ ఖలీద్, వైస్ చైర్మన్ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ కుషీద్ అహ్మద్, సయ్యద్ నజీర్ అహ్మద్, హారున్, రషీద్, మునువార్, షేక్ ఇస్మాయిల్, ఉస్మాన్ బాషా, మార్కాపురం సోషల్ మీడియా రఫీ, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# ఉమ్మడి కూటమి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం

పంగులూరు, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికలలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపిస్తే అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందని గొట్టిపాటి కమల కిషోర్ స్పష్టం చేశారు. ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా పార్టీ శ్రేణులతో కలిసి శనివారం సాయంత్రం జె పంగులూరు మండలం ముప్పవరం గ్రామంలో కమల కిషోర్ విస్తృత ప్రచారం చేపట్టారు. గ్రామ ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకుంటూ గత ప్రభుత్వం లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ ఈనెల మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటువేసి అద్దంకి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ బాపట్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి తేనేటి కృష్ణ ప్రసాద్ లను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమేనని, చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందన్నారు. స్వర్ణాంధ్రప్ర దేశ్ సాధనే చంద్రన్న లక్ష్యమన్నారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. పెన్షన్లు నాలుగు వేల రూపాయ లకు పెంచి ఇవ్వటమే కాకుండా బిడ్డల చదువుకు ప్రతి ఒక్కరికి రూ.15 వేల చొప్పున ఇస్తామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతోపాటు, ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఆడపడుచుకు నెలకు రూ.1500 ఆర్థిక సాయం, రైతులకు ఏటా రూ.20 వేలు పంట సాయం అందిస్తామన్నారు. సూపర్ సిక్స్ తోపాటు అద్దంకి నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తామని కమల కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నేతలు కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.



# బుర్రాను కలిసిన పెద్ద పట్టపుపాలెం కన్వీనర్లు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను పెద్దపట్టపుపాలెం సచివాలయ కన్వీనర్లు ఆవల జయరామ్, పుల్లా హరిబాబు, ఆవల సోమయ్య ఆధ్వర్యంలో గృహసారధులు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా పార్టీ కార్యాలయంలో శనివారం కలిశారు.








# ఓటమి భయంలో జగన్

సూర్యప్రతినిధి, ఒంగోలు

నాడు తన తండ్రి మరణానికి రిలయన్స్ కారణమని దాడులు చేయించావు.. అమాయకులను బలిచేశావు.. నేడు ఆ సంస్థకు చెందిన వ్యక్తికి ఎంపి పదవి ఇచ్చావు.. ఎవరు మోసకారి.. పాస్‌పుస్తకాలపై నీ బొమ్మ ఎందుకు జగన్.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ప్రజల భూములకు రక్షణ లేకుండా చేశావు.. నాడు సంక్షేమానికి టిడిపి 19.15 శాతం కేటాయిస్తే నువ్వు 15.8 శాతం కేటాయించి అబద్దాలు చెప్పుకుంటున్నావు.. చివరికి ఇంటి వద్ద పెన్షన్లు ఇవ్వాలని మేము అంటే వృద్ధుల ప్రాణాలతో శవ రాజకీయాలు చేస్తున్నావు.. నీ నల్లచట్టం చెల్లదు అంటూ ల్యాండ్ టైటిలింగ్ ప్రతులు చింపి జగన్ మోసాలపై టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు దర్శి ప్రజాగళం సభలో విరుచుకుపడ్డారు.

## మాగుంట అంటేనే బ్రాండ్..

మూడు పార్టీలు కలిశాకా వేరే పార్టీకి అవకాశం లేదని, అటు కేంద్రం ఇటు రాష్ట్రంతో డబుల్ ఇంజన్ సర్కార్ ఏపీలో రాబోతుందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. మాగుంట ఒంగోలు బ్రాండ్.. అలాంటి వ్యక్తిని కాదని సైకో ఎర్రచందనం స్మగ్లర్‌ని తెచ్చాడు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తండ్రి ఎమ్మెల్యే, ఇప్పుడు రవికుమార్ సమర్ధవంతమైన నాయకులుగా ఉన్నారు. క్యాంపెయిన్‌లో కాన్పు చేసి తల్లి బిడ్డను కాపాడింది. మిమ్మల్ని కాపాడే శక్తి లక్ష్మికి ఉంది. సమర్ధవంతమైన డాక్టరే కాదు ప్రజా నాయకులు కూడా. జనసేనాని పవన్ కళ్యాణ్ ఒక పవర్ స్టార్. ప్రజా జీవితంలో నిజమైన హీరో. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా సైకోని ఇంటికి పంపాలన్నదే ఆయన అభిమతం. దేశాన్ని 2047కి నెంబర్ వన్ చేయాలనేది మోదీ సంకల్పం. తెలుగు జాతిని ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయాలన్నదే మా సంకల్పం. ఐదేళ్లు జగన్ పరదాలు కట్టుకొని తిరిగాడు.

## భూమి మీది.. బొమ్మ జగన్‌ది

పట్టాదారు పాసు పుస్తకం చూస్తే జగనన్న భూ హక్కు చట్టం ఉంది. భూమి జనాలది.. బొమ్మ జగన్‌దా? ఈ పుస్తకాన్ని చించి చెత్తబుట్టలో పారేయాలి. ఆ పుస్తకం భూమి యజమాన్యులది ఉండాలి. అది మీ భూమి మీ హక్కు. అంతేగాని మన భూమి మీద సైకో పెత్తనం ఏంటి? పట్టాదారు పాసుపుస్తకం 10 (1) లేదు. అడంగల్ లేదు. అన్నింటిని రద్దు చేసే జగన్ పేరుతో మీ భూములన్ని ఆన్‌లైన్‌లో పెట్టుకుంటారంట? అదే విధంగా క్రిటికల్ రివర్ అనే కంపెనీకి ఈ బాధ్యతను అప్పగించేందుకు సిద్ధపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. జగన్ యముడు మీ భూమి లెక్కలన్నీ రాసేసుకున్నాడు. మీ భూమి మీది కాదు. మీ భూమి సైకో గుప్పెట్లో ఉంది. ఆయన ఒక ప్రైవేటు కంపెనీ పెట్టుకున్నాడు. అందులో రికార్డుల్ని భద్రపరుచుకున్నారు. ఆ రికార్డుల్ని మార్చేస్తే మీ భూమి గోవిందా. ఈ చట్టం అక్టోబర్ 2023 నుంచి అమల్లోకి వచ్చేసింది. అందరి మెడలకు ఉరితాళ్లు వేసి జలగ సైకో బటన్ ఇంటి దగ్గర పెట్టుకున్నాడు.

## అవినాష్ చేతికి గొడ్డలిచ్చి రాష్ట్రం మీదకు..

నాలుగో రత్నం మైనింగ్ మాఫియా, గెలాక్సీ గ్రానైట్‌ని కొల్లగొట్టారా లేదా? ఐదో రత్నం హత్యా రాజకీయాలు, ఆరో రత్నం ప్రజల ఆస్తుల కబ్జా, ఏడో రత్నం ఎర్రచందన్న గంజాయి, ఎనిమిదో రత్నం దాడులు కేసులు, తొమ్మిదో రత్నం శవరాజకీయాలు - 2014లో తండ్రి లేని బిడ్డ అని జగన్ వచ్చాడు. రిలయన్స్‌పై దాడులు చేయించారు. 2019 అధికారంలోకి వచ్చాక అదే రిలయన్స్ మనిషికి ఎంపీ పదవిని కట్టబెట్టారు. 2019లో హూ కిల్డ్ బాబాయ్ అని అడుగుతున్నాను. అలాంటి వ్యక్తిని పక్కన పెట్టుకున్నారు. అవినాష్ రెడ్డి పిల్లోడైతే పలకా బలపం ఇవ్వాలి గాని పార్లమెంట్‌కు పంపకూడదు. పలకా బలపం ఇవ్వాల్సిన వ్యక్తికి గొడ్డలి ఇచ్చి కడప మీదకు పంపావు. 2019లో కోడి కత్తి డ్రామా లాడారు, ఇప్పుడు గులకరాయి డ్రామా లాడుతున్నారు. రాయి కనపడలేదు గాని దెబ్బ తగిలింది. శవరాజకీయాలు చేయడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య.

## ముసలి వాళ్లను చంపి ఓట్లు దండుకునే కుట్ర

సూపర్ సిక్స్ తో పాటు బ్రహ్మాండమైన మేనిఫెస్టోని తెచ్చాం. కేంద్రంలో మోదీ గ్యారెంటీతో పాటు కూటమి మేనిఫెస్టో వచ్చింది. మన మేనిఫెస్టో గలగల, జగన్ మేనిఫెస్టో వెలవెల. పింఛన్ రూ.200 నుంచి రూ.2,000 చేసిందెవరు? ఇదే విషయం ఆ సైకోకి గూబపగిలేట్టు కొట్టి చెప్పాలి. జగన్ ఓ అబద్దాల కోరు. ఇలాంటి వ్యక్తిని భూస్థాపితం చేయాలి. వాలంటీర్లు ప్రజలకు సేవ చేయడానికి పెట్టుకోవాలి గాని రాజకీయ ఏజెంట్లుగా పెట్టుకోకూడదని చెప్పాను. మనం కట్టే పన్నులతోనే వాళ్లకు రూ.5,000 జీతాలు ఇస్తున్నారు. ఎన్నికల డ్యూటీలో పెట్టవద్దని చెబితే పేదవాళ్లపై కక్షకట్టి ఏప్రిల్‌లో 33 మంది ప్రభుత్వ హత్యలు చేసిన వ్యక్తి జలగ సైకో. ఇప్పుడు నేరుగా ఇంటి వద్దనే ఇవ్వకుండా బ్యాంక్‌లో వేశారు. బ్యాంకుల చుట్టూ తిరగలేక ఇప్పటికే ఏడుగురు చనిపోయారు.

## కూటమి వస్తే అదనపు సంక్షేమం

ప్రతి పేద, ముసలి వాళ్లకు రూ.4 వేల పింఛన్ ఇస్తాం. పెంచిన పింఛన్ ఏప్రిల్ నుంచే ఇస్తాం. ఇంటి దగ్గరనే పింఛన్ ఇస్తాం. సచివాలయాల్లో 1.50లక్షల మంది ఉన్నారు. ఒక్కొక్కరు 40పింఛన్ ఇస్తే రెండ్రోజుల్లో సరిపోతుంది. అలా చేస్తే సైకోకి ఓట్లు పడవు. మనుషులను చంపేసి రాజకీయ లబ్ది పొందాలనుకునే దుర్మార్గుడిని సైకో కాకపోతే ఏమంటారని దుయ్య బట్టారు. కూటమి అధికారంలోకి వస్తే జగన్ పథకాల కంటే 20 శాతం ఎక్కువ ఇచ్చే పూచి మాదని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలన్నీ తీర్చేస్తాం

ఉద్యోగులకు పీఆర్సీ, ఇంటీరియం రిలీఫ్, మొదటి తారీఖు జీతాలు ఇస్తాం. రిటైర్ ఉద్యోగస్థుల పెన్షన్ మొదటి తారీఖు ఇచ్చే బాధ్యత మాది. పోలీసులకు జీతాలు సక్రమంగా వస్తున్నాయా? పీఎఫ్, డీఏ, టీఏ వస్తున్నాయా? మళ్లీ మేం వచ్చిన వెంటనే రావాల్సిన బకాయిలు ఇస్తాను. మెరుగైన జీవితం కావాలంటే కూటమికి ఓటు వేయాలి.

## దర్శిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

దర్శిలో ఇంటర్ నేషనల్ డ్రైవింగ్ స్కూలును మళ్లీ తీసుకువస్తాను. దొనకొండలో పరిశ్రమలు పెడతాను. జాబు రావాలంటే బాబు రావాలి. గంజాయి ఉండాలంటే జగన్ ఉండాలి. గంజాయి వద్దు జాబు ముద్దు. గోదావరి నీళ్లను నాగార్జున సాగర్‌లో కలిపి నీటి ఎద్దడి లేకుండా చేయాలని ఒక ప్రాజెక్టును తెచ్చి దర్శిలో మూడు పంటలు వేసుకునే ప్రణాళిక రచిస్తే జగన్ నాశనం చేశారు. దర్శికి నీటి సమస్య లేకుండా చేస్తాను. ప్రతి ఒక్క ఇంటికి సురక్షిత మంచి నీరందిస్తాం. తాళ్లూరులో మొగిలిగుండాల రిజర్వాయర్ శంకుస్థాపన చేస్తే ఒక్క అడుగు ముందుకు వేయలేదు. మళ్లీ నేను వచ్చాక పూర్తి చేస్తాను. నడికుడి - కాళహస్తి రైల్వేలైను వస్తే ఈ ప్రాంతంలో హైదరాబాద్, తిరుపతి పోవాలంటే దర్శి నుంచి నేరుగా వెళ్లొచ్చని, దీనిని పూర్తి చేస్తాను. పెద్ద ఉయ్యాలవాడలో రాకపోకల కోసం మూసినదిపై వంతెన, బొట్లపాలెం దొర్నపు వాగుపై ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తిచేయాలి. రాగమక్కపల్లి వద్ద ఎంఎస్‌ఎంఈ ప్రాజెక్టు రూ.7కోట్లతో ప్రారంభించిన పనులు ఆగిపోయాయి. చందోర వద్ద రూ.6 కోట్ల ఓవర్ బ్రిడ్జికి జగన్ అప్రోచ్ కూడా వేయలేదు. వేయిస్తాం. గుండ్లకమ్మ ఎగువ నీటిని మల్కాపురం దగ్గర లిఫ్ట్ చేసుకొని ముడ్లమూరు, తాళ్లూరుకు నీళ్లందించే అవకాశం ఉంది. దర్శికి మహర్దశ వస్తుంది. దర్శికి మంచి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి. ఈ ఒంగోలుకు మంచి ఎంపీ బ్రాండ్ అంబాసిడర్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి. అజాత శత్రువు, ఒక్క పైసా అవినీతి లేదు, నీతి నిజాయితీకి మారుపేరు. వైసీపీ ఎంపీ ఎర్రచందనం బందిపోటు. మీకు బందిపోటు కావాలా? నీతిమంతుడు కావాలా? జేఎస్పీ నాయకులు గరికపాటి వెంకట్, నారపుశెట్టి పాపారావు, పమిడి రమేష్, గోరడ్ల రవికుమార్‌లు బ్రహ్మాండంగా పని చేస్తున్నారు. భవిష్యత్‌లో వీళ్లందరికి న్యాయం చేసే బాధ్యత మాది. కూటమి మేనిఫెస్టో ప్రజల్లోకి వెళితే జగన్ కి పుట్టగతులు ఉండవని అన్నారు.

# జగన్‌కు రోజులు దగ్గరపడ్డాయి

త్వరలో అధికారంలోకి కూటమి ప్రభుత్వం - సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం

సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి, జగన్‌ను గద్దె దించండి

దామచర్ల, మాగుంటను అఖండ మెజార్టీతో గెలిపించాలి

49,48,47,46 డివిజన్లలో దామచర్ల, మాగుంట రోడ్ షోకు ప్రజలు బ్రహ్మారథం

చంద్రన్న పాలనలోనే రాష్ట్రం సుభిక్షం - మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్ధి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్ధి మాగుంట శ్రీనివాసులురెడ్డి శనివారం ఒంగోలులో చేపట్టిన రోడ్ షోకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. 49, 48, 47, 46వ డివిజన్లలో ఈ రోడ్ షో కొనసాగింది. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజేపి అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్‌తో కలిసి రోడ్ షోను నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి జనార్ధన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసుకుంటేనే అన్నీ వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని గెలిపించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఒంగోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, మాగుంట శ్రీనివాసులరెడ్డి ఎంపికి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ డివిజన్‌ల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కొండేపి ఈవిఎంల కమిషనింగ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కొండపి నియోజకవర్గ ఎన్నికలలో ఉపయోగించే ఈ.వి.ఎంల కమిషనింగ్‌ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ పరిశీలించారు. ఈ ప్రక్రియ చేపట్టిన రైజ్ ఇంజనీరింగ్ కాలేజీని శనివారం ఆయన సందర్శించి కమిషనింగ్‌లో భాగంగా సింబల్స్ లోడింగ్, అవసరమైనచోట సీల్ వేస్తున్న తీరును స్వయంగా వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ మొత్తం ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెండవ ర్యాండమైజేషన్ అనంతరం



సంబంధిత వివరాలతో కూడిన జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఇచ్చామన్నారు. ప్రస్తుత కమిషనింగ్ ప్రక్రియ ఈ ప్రకారమే వారి సమక్షంలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కొండపి నియోజకవర్గానికి ఈ.వి.ఎం లను కూడా ఈ కాలేజీ నుంచే పంపించేలా స్ట్రాంగ్ రూమును ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. పంపిణీ సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పోలింగ్ కేంద్రాల వారీగా ఈ.వి.ఎంలను భద్రపరుస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన వెంట రిటర్నింగ్ ఆఫీసర్ కుమార్, ఇతం ఏ.ఆర్.ఓ.లు ఉన్నారు.

# కందుకూరు లో సైకిల్ జోరు

- ఏ నోట విన్నా ఇంటూరి గెలుపు మాటే
- టిడిపి నీడకు పరిగెడుతున్న వైసీపీ శ్రేణులు





కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు తెలుగుదేశం పార్టీలోకి అధికారపార్టీ నుంచి వలసల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. వెళ్లొద్దని వైసిపి పెద్దలు ఎంత బతిమలాడుతున్నా, ఆ పార్టీ శ్రేణులు మాత్రం గట్టుదాటుకొని తెలుగుదేశం పార్టీ చెంతకు చేరుతున్నారు. రోజురోజుకీ పెరుగుతున్న వలసలతో ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి మరింత బలంగా మారింది.

**కందుకూరు పట్టణంలో....**

గుర్రంవారిపాలెంకు చెందిన వైసీపీ సీనియర్ నాయకులు దామా వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి సుబ్బారావు, ఉప్పుటూరి సుబ్బారావు (మిల్క్), ఉప్పుటూరి శ్రీనివాసరావు, రమేష్, అంజయ్య, రవి, ఉప్పుటూరి శేషయ్య కుమారులు, శ్రీనివాసరావు, చెంచయ్య, ఇంకా పలు కుటుంబాల వారు వైసీపీకి రాజీనామా చేసి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు.

పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, స్థానిక నాయకులు గుర్రం మల్లికార్జున, అత్తోట మధుబాబు, గొల్లపూడి శ్రీనివాసరావు, గుండవరపు నరసింహారావు, గుర్రం మణి, ముప్పవరపు వేణు, బద్దిపూడి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

**వలేటివారిపాలెంలో....**

వలేటివారిపాలెంకు చెందిన సందాడి సంజీవ్ కుమార్, రూపినేని మాల్యాద్రి, మాధవరావు, వలేటి క్రాంతి కుమార్, కంచర్ల యుగంధర్, కల్లూరి కొండపనాయుడు రామ్మోహన్, వలేటి అంజయ్య, బండి మాధవరావు, గాలంకి మాలకొండయ్య, మాధవ, నల్లగట్ల ఆంజనేయులు, షేక్ అబ్దుల్ ఖాదర్, రహమత్ బాషా, ఇమ్రాన్ బాష, మస్తాన్, దస్తగిరి, ముమ్మడిసింగ్ రమణయ్య, పాలపర్తి బాబురావు, గంగారావు, రామకృష్ణ కుటుంబాల వారు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షులు కాకుమాని ఆంజనేయులు, కాకుమని హర్ష, వలేటి నరసింహం, గుత్తా మహేశ్వరరావు, కొండయ్య, మాల్యాద్రి, వలేటి నరసింహం, బూదాల మాధవరావు, తిరుపతయ్య, షేక్ ఖాజావలి, ఇర్ల ప్రసాద్, మాల్యాద్రి, చల్లా హనుమంతరావు, సుబ్బారావు, అంజి, సాల్మన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**చాకిచెర్ల నుంచి...**

ఉలవపాడు మండలం చాకిచెర్ల పంచాయతీ శ్రీశ్రీ నగర్ కు చెందిన వైసిపి నాయకులు ఒంగోలు శ్రీహరి, వార్డు మాజీ సభ్యుడు తాటితోటి సుధాకర్ లు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. యూనిట్ ఇంచార్జ్ తాటితోటి రవి ఆధ్వర్యంలో వీరు పార్టీలో చేరారు.

# తెలుగుదేశం ద్వారానే యువతకు ఉపాధి అవకాశాలు

పంగులూరు, మేజర్ న్యూస్: టిడిపి అధికారంలోకి రాగానే యువతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి వారికి ఉద్యోగం, ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తారని తెదేపా అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ అన్నారు. జె పంగులూరు మండలంలోని కోటపాడు గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి హర్షవర్ధన్ మాట్లాడుతూ తొలి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్ పైనే పెడతానని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు.,చంద్రబాబు నాయుడుకి సంపద సృష్టించగల సమర్థత ఉందని, స్పష్టమైన విజన్ ఉన్న నాయకుడని, యువత కలల సౌధాన్ని నిర్మించడం అలాంటి నాయకత్వానికే సాధ్యమని స్పష్టం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ గా నిలవాలంటే మళ్లీ ఎన్డీయే కూటమి చంద్రబాబు నాయుడు సారథ్యంలోనే సాధ్యం అవుతుందన్నారు, ప్రజలందరూ ఎన్డీయే కూటమికి మద్దతు పలికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి



అహర్నిశలు కృషిచేసే తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని గొట్టిపాటి హర్షవర్ధన్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి,బిజెపి,జనసేన నేతలు కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

# మోసపూరిత మాటలు నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరు

- ఎన్నికల ప్రచారంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు

మార్కాపురం, మేజర్‌న్యూస్: మోసపూరిత మాటలు నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని, వైకాపా విజయం సాధిస్తుందని మండలంలోని బొడిచర్ల బొందలపాడు శివాపురం మాల్యవంతునిపాడు జరిగిన ఎన్నిక ప్రచారంలో గిద్దలూరు శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబు అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏపీఐఐసీ చైర్మన్, జంకె వెంకటరెడ్డి పాల్గొన్నారు. అన్నా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రజలకు మంచి జరిగితేనే ఓట్లు వేయాలని, అన్ని కులాలకు చెందిన వ్యక్తిని కాబట్టే గిద్దలూరు నియోజకవర్గం ప్రజలు ఆదరించి 81 వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించారని రాంబాబు చెప్పారు. అంతేకాకుండా పార్టీలకతీతంగా కుల మత భేదాలు తేడా లేకుండా 2019లో జరిగిన ఎన్నికలలో ఓట్లు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారని, ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలు మరలా ప్రతి ఒక్కరికి అందాలంటే రాష్ట్ర



ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీ అన్న రాంబాబును, అలాగే ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి గెలిపించాలని తెలిపారు. ఏపీఐఐసీ చైర్మన్, ప్రకాశం జిల్లా వైకాపా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం సీఎం జగన్ 124 సార్లు బటన్ నొక్కారని తెలిపారు. తాను ప్యాకేజ్ టర్న్ అయితే చంద్రబాబు ఆఫర్ చేసిన 30 కోట్లు మంత్రి పదవిని ఎప్పుడో దక్కించుకునే వాడినని అన్నారు. ఎవరు ప్యాకేజ్ స్టార్లో ప్రజలు ఎన్నికల్లో తేలుస్తారని వెల్లడించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మార్కాపురం ఎంపీపీ, వైకాపా మహిళా నాయకురాలు కంది ప్రమీల రెడ్డి, సర్పంచ్ గోమసాని వెంకటేశ్వర్లు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇంటూరి ప్రచారంలో ఉరకలెత్తిన ఉత్సాహం

- లింగసముద్రం మండలంలో జోరుగా చేరికలు

లింగసముద్రం, మేజర్‌న్యూస్: లింగసముద్రం మండలం గంగపాలెం, మాలకొండరాయునిపాలెం పంచాయితీల్లో ఎన్నికల ప్రచారంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో నాగేశ్వరరావుకు ఘన స్వాగతం పార్టీ శ్రేణులు పలికాయి. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తిమ్మారెడ్డిపాలెం చెరువుని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, సోమశిల నుంచి నీళ్లు తెప్పిస్తే చెరువు ఆయకట్టు పరిధిలోని గంగపాలెం రైతుల కష్టాలు తీరుతాయి. రాబోయే ప్రభుత్వంలో మొదటగా ఈ పని పూర్తి చేస్తాను అన్నారు. వైకాపా



ప్రభుత్వంలో రోడ్లు గురించి పట్టించుకోలేదు. గ్రామాల మధ్య లింకురోడ్లు, ప్రధానమైన డ్రైనేజీ వసతులు ఏర్పాటు చేస్తాను. ఇవన్నీ నెరవేరాలంటే రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నన్ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రెండు పంచాయతీల్లో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు.

**గంగపాలెంలో....**

స్వర్ణ గురుబ్రహ్మం, వెంకటేశ్వర్లు, ఓంకారం, ముసలయ్య, సురేష్, చిన్నయ్య, పట్టపు ఆశీర్వాదం, జోసఫ్, రోశయ్య, పాలేరు నాని బొమ్మల సురేష్, కొనికి బాబి, స్వర్ణ సురేంద్ర, బొమ్మల రాజేష్, చిరుమామిళ్ల సింగయ్య, శెట్టి వీరయ్య, బేతంశెట్టి నాగ ఆంజనేయులు, రావూరి శ్రీను, రావూరు సుబ్బారావు, సాదినేని మాలకొండయ్య, కాగుటూరి, వెంకటేశ్వర్లు గొల్ల సుబ్బయ్య తదితరులు నాగేశ్వరావు సమక్షంలో పార్టీలో చేరారు.

**మాలకొండరాయుని పాలెంలో.......**

చావా నరసయ్య, తిరుపతయ్య, రమణయ్య, వెంకటసుబ్బయ్య, అభిలాష్, వెంకయ్య, గుంటుపల్లి బాబూరావు, ఆదియ్య మాధవరావు, మాలకొండయ్య, చేవూరు మాలకొండయ్య, మాలాద్రి, సినిమాలాద్రి, జయరాం, యేసురాజు, ఓట్లు రాజు కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు కే.కుసుమకుమారి, గ్రామ పార్టీ అధ్యక్షులు త్రోవగుంట వెంగళరావు, మాధవరపు రమణయ్య, విశ్వనాధపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, గనిపినేని బ్రహ్మయ్య, అత్తంటి రంగయ్య, వెంకట్రావు, చిరుమామిళ్ల శ్రీనివాసులు, గొర్రెపాటి పెద్ద చెంచురామయ్య, చిరుమామిళ్ల రాజేంద్రరావు, చిరుమామిళ్ల బ్రహ్మయ్య, అత్తంటి రామారావు, కంచర్ల మాలకొండయ్య, ఉన్నం వీర, ఆడపా రంగయ్య, గాలంకి ప్రసాదు, ఉన్నం వీరాస్వామి, చేబ్రోలు మాలకొండయ్య, పొంకం బ్రహ్మయ్య, పెన్నా హజరత్, మల్లిబోయిన నరసింగరావు, డేగా రమేష్, గొల్లపల్లి భాను, కొల్లుబోయిన మనోజ్, మల్లిబోయిన మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి లక్ష్మికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో హిందూజ

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎన్.డీ.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మద్దతుగా డాక్టర్ కడియాల హిందూజ ప్రచారం నిర్వహించారు. దర్శి పట్టణంలోని బాలాజీ వెంచర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. దర్శి ఎమెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డిని ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఆమె వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## 33 గొర్రె పిల్లలను కొరికిన కుక్కలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రెక్కడితే గాని డొక్కాడని కుటుంబం ఎండ అనక వాన అనక గొర్రెలు మెప్పుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబం, కుక్కలు కరవడం తో ఆయన కుటుంబం చిన్న భిన్నం అయ్యింది. మండల కేంద్రమైన ముండ్లమూరు గ్రామానికి చెందిన ఇండ్ల మల్లయ్య (యానాది) 33 గొర్రె పిల్లలను కుక్కలు శనివారం రాత్రి కొరికి చంపాయి. 33 గొర్రె పిల్లలను కుక్కలు కొరికి చంపడంతో తమకు రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి మండల ఇంచార్జ్ నాగేశ్వరరావు, టిడిపి మండల మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, నాయకులు బేతపూడి రామారావు, గుంటుపల్లి రంగనాయకులు సోమేపల్లి అనిల్, మాలెంపాటి కోటయ్య, దొడ్డాల రామయ్య తదితరులు సంఘటన స్థలాన్ని పరిశీలించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు.



# ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జునరెడ్డి సోదరి పద్మ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: శనివారం గిద్దలూరు నగర పంచాయతీ 19, 20 వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి సోదరి పద్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా సోదరి పద్మకి వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సోదరి పద్మ మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాల వల్ల ప్రతి పేద నిరుపేద కుటుంబములోని చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు ప్రతి ఒక్కరు లబ్ధి పొందారని, ప్రతి కుటుంబంలోని మహిళను లక్షాధికారిగా చూడాలన్న జగన్ అన్న సంకల్పానికి నిదర్శనం నవరత్నాలు అని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి జగనన్నను గెలిపించుకుందామని ఇప్పుడు అమలవుతున్న పథకాలే మరింత మెరుగ్గా ప్రజలకు లబ్ధి పొందేలా జగనన్న మేనిఫెస్టోను రూపొందించడం జరిగిందని, అందులోనూ ఆచరణకు సాధ్యమయ్యే పథకాలను మేనిఫెస్టోలో చూపించడం జరిగిందని, అది గ్రహించి జగనన్నకు తోడుగా నిలుద్దాం, అంతేకాకుండా టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని తెలియజేశారు అది మన రాష్ట్రం ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆ



పథకాన్ని అమలు చేయలేని పరిస్థితి ఇప్పటికే ఆర్థికంగా బలంగా ఉన్న కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల్లో ఈ పథకం ప్రవేశపెట్టడం వల్ల రెండు రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బ తినడమే కాకుండా రోజు వారి కూలి చేసుకునే ఆటో, టాక్సీ, లాంటి ప్రైవేట్ ట్రావెల్స్ వారు ఎన్నో రకాలుగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ కుటుంబాన్ని కూడా పోషించుకోలేని పరిస్థితుల్లో ధర్నాలు కూడా చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే పరిస్థితిలో ఉన్నారు. మనమందరం నిత్యం వార్తల్లో చూస్తూనే ఉన్నాము. అలా చేయడం వల్ల రాష్ట్ర అభివృద్ధి ఆర్థికంగా వెనకబడడమే కాకుండా జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కూడా కుంటు పడే అవకాశం ఉన్నది. అంతేకాకుండా ఇంటి వద్దే పెన్షన్ తీసుకునే విధానం కానీ, రైతు భరోసా కానీ, వాహన మిత్ర కానీ, నాడు-నేడు కింద బడులు, ఆసుపత్రులు నూతనముగా మార్చుకోవడం గానీ, కొన్ని లక్షల మందికి వాలంటరీ వ్యవస్థ ద్వారా, గ్రామ వార్డు సచివాలయం వ్యవస్థల ద్వారా ఉపాధిని కల్పించిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని, ఇలా చెప్పుకుంటూ పోతే జగనన్న ప్రవేశ పెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు, దేశంలోనే మన రాష్ట్రం అగ్రగామిగా నిలిచేలా చేశాయని, ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెలే అభ్యర్థిగా కుందురు నాగార్జున రెడ్డిని, ఎంపి అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆశీర్వదించి, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఈ నెల 13న గెలిపించి, అభివృద్ధిని కొనసాగించేలా చేయాలని తెలియజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డులోని ముఖ్య వైసీపీ నాయకులు పాలుగుల్ల నరసింహారెడ్డి, పాలుగుల్ల తిరుపతిరెడ్డి, పాలక వీటి బాల చెన్నయ్య, కౌన్సిలర్‌లు గోన రంజిత్, శ్రీరాములు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు, అభిమానులు అందరూ పాల్గొనడం జరిగినది.

## ఆర్థిక సహాయం చేసిన జిఎస్ఆర్ డెవలపర్స్ అధినేత



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని హయ్యర్ నగర్ కు చెందిన బత్తుల పున్నయ్య కు కలిగిన అనారోగ్య సమస్యను తెలుసుకొన్న బాపట్ల జీ యస్ ఆర్ డెవలపర్ గుండ్రెడ్డి శివా 10,000 రూపాయిలు ఆర్థిక సహాయం ను అందజేశారు.ఈసందర్భంగా శివా మీడియాతో మాట్లాడుతూ పున్నయ్య పెయింట్ వర్కర్ గా మంచి నైపుణ్యత గల వ్యక్తి అని అన్నారు. అదే విధంగా పున్నయ్య ఆరోగ్యం కుదుట పడాలని ఆ భగవంతుడిని కోరుకుంటూ తోచిన సహాయం చేయడం జరిగిందన్నారు.బాపట్ల పట్టణం హయ్యర్ నగర్ యూత్ నాయకుడు సలగల సురేష్ మాట్లాడుతూ, ఆపద సమయంలో గుండ్రేడ్డి శివ ఆధ్వర్యంలో ఎంతో మందికి ఆర్థిక సహాయం ను అందజేసిన విషయం ను గుర్తు చేసుకోవాలి అని అన్నారు. మా మిత్రుడి బలహీనత ను ఉద్దేశించి చేసిన 10,000 రూపాయిలు సహాయం ఆ కుటుంబానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో చందు,అశోక్, తేజ పాల్గొన్నారు.

## ఒంగోలులో ఓటింగ్ తీరును పరిశీలించిన - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలలో ఓటర్లకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఎన్నికల విధులలో పాల్గొనే వారికోసం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జిల్లావ్యాప్తంగా శనివారం నుండి ప్రారంభమైనది. తొలిరోజు పి.ఓలకు, ఏ.పి.ఓలకు ఈ అవకాశాన్ని కల్పించారు. ఈ నేపథ్యంలో స్థానిక డి.ఆర్.ఆర్.ఎం మున్సిపల్ హైస్కూలులో ఓటింగ్ జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ఉంటున్నందున ఓటర్లకు అవసరమైన త్రాగునీరు, టెంట్లు, కుర్చీలను, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసిన విధానాన్ని ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, హెూమ్ ఓటింగ్, ఈ.వి.ఎంల కమిషనింగ్ జిల్లావ్యాప్తంగా నియోజకవర్గాల స్థాయిలో జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. పొరుగు జిల్లాలలో ఓటు ఉండి ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగుల కోసం జిల్లా కేంద్రమైన ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలో ఈనెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఓటు వేసేలా ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పనిచేస్తున్న జిల్లాలోనే ఓటు వేసే అవకాశం కల్పించాల్సి ఉన్నందున ఈ విధమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట రిటర్నింగ్ ఆఫీసర్ జి.వి. సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, ఇతర ఏ.ఆర్.ఓలు ఉన్నారు.

## క్విస్‌లో ఓటు హక్కుపై అవగాహన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని వెంగముక్కపాలెం వద్ద ఉన్న క్విస్ కాలేజ్ అఫ్ ఫార్మసీ ఏన్ఎస్ఎస్ యూనిట్, యూత్ రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో ఓటరు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ డా గాయత్రి, కళాశాల ప్రిన్సిపాల్ డా ఏం. కిషోర్ బాబులు పలు విషయాలు తెలియజేశారు. ప్రకాశం డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ డా. రవి డా. జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు అనేది ప్రజాస్వామ్యములో చాలా ముఖ్యయ్యిందన్నారు. రవి మాట్లాడుతూ ఏ నెల 13 వ తేదీ న జరుగు ఎలెక్షన్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ శ్రీను, ఫార్మకాలజీ విభాగాధిపతి డా. రేవతి, డా, జాలిరెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏన్ఎస్ఎస్ అండ్ యూత్ ఐఆర్‌సి ఎస్ కోర్డినేటర్ ధనమ్మూర్తి పర్యవేక్షించారు.

# దామచర్ల, మాగుంటను అఖండ మెజార్టీతో గెలిపించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మి ఆధ్వర్యంలో కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళుతూ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి, వివరిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాకర్ల రమేష్, ముత్యాల నాగేశ్వరరావు, పోతంశెట్టి దుర్గాప్రసాద్ కందుల పద్మ, రజక సాధికార కమిటీ ఎం. శీను, టౌన్ బీసీ సెల్ ఎల్లటూరి వేణు, టౌన్ ఐటిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ గంజేరుపల్లి జగదీష్, 29వ డివిజన్ భూత్ ఇన్చార్జిలు ఎండ్లూరి నాగేశ్వరరావు, గుంజి విజయలక్ష్మి, డీలక్స్ మస్తాన్, సయ్యద్ రబ్బాని, షేక్ సుభాని, షేక్ అష్రఫ్ వలీ, షేక్ రసూల్ బాషా, షేక్ కాలేషా, షేక్ సర్దార్, షేక్. అజీస్ అయినాబత్తిన వెంకటేష్, చెన్ను శివ, దేవరకొండ నవీన్



బాబు, మేకల నారాయణ,పసుపులేటి ప్రభు, కండ్లగుంట మస్తాన్ బాబు, మునగాల రామాంజనేయులు, మన్నెపల్లి శ్రీను, తోట నారాయణ, సోమా నాయక్, గుర్రం ఆకాష్, పల్లపు సుమంత్, కూటాకొల్ల శ్రీనివాసరావు, 29వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు దాలా మహేష్, జనసేన పార్టి నాయకులు పోతంశెట్టీ శ్రీ పాద సాయి,ఏలూరి వెంకటేష్ తదితర కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఒంగోలు లోక్ సభకు అదనపు బ్యాలెట్ యూనిట్లు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు లోక్ సభ నియోజకవర్గ ఎన్నికలలో ఉపయోగించే అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి. ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ పరిశీలించారు. ఎఫ్.ఎల్.సి. జరుగుతున్న స్థానిక మామిడిపాలెంలోని ఈ.వి.ఎం గోడౌన్లను శనివారం ఆయన సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొత్తం 2408 బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి.ని శనివారం రాత్రికి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వారు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ అసెంబ్లీ ఎన్నికల ఈ.వి.ఎం.ల కమిషనింగ్ శనివారంతో పూర్తి అవుతున్నందున సోమవారం నుంచి లోక్సభ ఎన్నికలలో వినియోగించే ఈ.వి.ఎం.ల కమిషనింగ్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు డి. క్రాంతికుమార్ (వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ), ఇతరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కొత్తపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెం, కె. పల్లెపాలెం, ఈతముక్కలలోని పలు పోలింగ్ కేంద్రాలను శనివారం పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్ సందర్శించారు. ఆయా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు, భౌగోళిక పరిస్థితులు, మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలను పరిశీలించి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన భద్రతా చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా జరగడానికి పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు, బారికేడింగ్, ఇతర ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఓటర్లు స్వేచ్ఛా యుత వాతావరణంలో నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించు కునే విధంగా సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి భద్రతాపరమైన లోపాలు, అవరోధాలు ఉన్న వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు.



ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల సమస్యలు, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులపై ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని, తన ఫోన్ నెంబర్ 9281034495 కు సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు ఫోన్ చేసి ఫిర్యాదులు తెలపవచ్చని పోలీసు పరిశీలకులు తెలియజేశారు. పోలీస్ అబ్జర్వర్ వెంట కొత్తపట్నం ఎస్సై సాంబశివరావు, సిబ్బంది ఉన్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటేయ్యండి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు మండలంలో మండువవారిపాలెం, పాతపాడు గ్రామంలో మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి మన ఒంగోలు మన వాసన్నా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని నాయకులు కార్యకర్తలు వాసన్నా అభిమానులు ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ ఇప్పుడు వాడికి డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరించారు. మిగిలిన పనులను పూర్తి చేయటానికి నాకు మరో అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నా పథకాలను సక్రమంగా అందుతున్నాయా...? లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఒంగోలులో ఐదేళ్లు ఎంతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ఎన్నో అడ్డంకులు ఎదురైనా టిడిపి నేతలు ఎన్నో కుట్రలు పండిన నగరంలో 25వేల ఇళ్ల పట్టాలు అందించామని తెలిపారు. 2024



గెలిచిన తర్వాత 25 వేల ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తామని భరోసా కల్పించారు. రానున్న ఎలక్షన్‌లో మరొకసారి టిడిపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి నవరత్నా పథకాలను గురించి వివరిస్తూ అలాగే సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు, స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షుడు,నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో నేత్రపర్వంగా వసంతోత్సవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: మరో దివ్య తిరుమలగా పేరొందిన ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పరాంకుశం సీతా రామాచార్యులు బృందం ఆధ్వర్యంలో వసంతోత్సవం కార్యక్రమాన్ని శనివారం నేత్రపర్వంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం శ్రీవారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చన, విశేష స్నపన తిరుమంజనం, సాయంత్రం వసంతోత్సవం, ఊంజల సేవ కార్యక్రమాలను వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం శోభాయమానంగా నిర్వహించారు.